నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | సెప్టెంబర్ 23. 2024 | www.navatelangana.com

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని ఒగోడు గ్రామానికి చెందిన మాద శ్రీను, తాటికల్ గ్రామానికి చెందిన మొగిలి రామ నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఇరువురి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా నకిరేకల్ పట్టణానికి చెందిన శంకర్, ఒగోడు గ్రామానికి చెందిన వెంకటయ్య, తాటికల్ గ్రామానికి చెందిన నిమ్మన గోటి సత్యం, కారింగు రాములు అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

'మిషన్ భగీరథ నీళ్లు ప్రతి ఇంటికీ అందించాలి'

నవతెలంగాన-చిట్యాల



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బోర్ వాటర్, కృష్ణ వాటర్ కలిపి ప్రజలకు తాగునీరుగా అందించడం వల్ల వెంకటాపురం ప్రజలు రక్షిత మిషన్ భగీరథ నీళ్లను నోచుకోవట్లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వెంకటాపురంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేకంగా మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం చేసి సంవత్సరాలు గడుస్తున్నా దాని నుండి త్రాగునీరు అందించకపోవడం వల్ల లక్షల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని వెంటనే అధికారులు ప్రత్యేక పైప్లైన్ ద్వారా మిషన్ భగీరథ నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల కమిటీ సభ్యుడు మాదరబోయిన వెంకన్న, చిరబోయిన గట్టయ్య,అవిశెట్టి కిరణ్, అవిశెట్టి మహేష్, పెరమాల విజయ్, పెరుమాళ్ళవెంకన్న, పద్మ సత్తమ్మ, రాములమ్మ అండాలు తదితరులు పాల్గొన్నారు.

జమిలికి కేబినెట్ ఆమోదం సరి కాదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ క్లాక్‌టవర్



జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పానగల్లు ఒకటి, రెండు, మూడవ వార్డులలో జరుగుతున్న సీపీఐ(ఎం) శాఖ మహాసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని, వాళ్ల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరన చేయడానికి ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. గత ఎన్నికల ముందు బిజెపి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాననిహామీ ఇచ్చి, హామీని తుంగలో తొక్కారన్నారు. రానున్న రోజుల్లో బిజెపిని గెలవకుండా అందరము శాయశక్తుల కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాముడు పేరుతో రాజకీయం చేస్తున్నారనిఆయన అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం6 గ్యారంటీలనుఅమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలోరైతు భరోసా, రుణమాఫీకొంతమంది మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన రైతులందరికీ కూడారుణమాఫీని వర్తింపజేయాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దేశంలోబిజెపి అనుసరిస్తున్నప్రజా వ్యతిరేక విధానాల ను తిప్పి కొట్టాలని అయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నత్తనడకన అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం జాడలేవన్నారు. మహాసభల ప్రారంభానికి ముందు ఆ పార్టీజెండాను సీనియర్ నాయకులు మైల యాదయ్య ఎగరవేశారు. మహాసభలకు అధ్యక్షు వర్గంగా మైల యాదయ్య ఆకిటి లింగమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శులకు సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండంపల్లి సరోజ, రుద్రాక్ష శేఖర్, 1 2 3 వార్డుల శాఖ కార్యదర్శిలు రుద్రాక్ష యాదయ్య, దండెంపల్లి దశరథ, రుద్రాక్ష రామచంద్రు, బుజ్జమ్మ,సాగర్ల మల్లయ్య,ఠాకూర్ కవిత, జానయ్య, నర్సింహ, ఉయ్యాల గోపయ్య, లక్ష్మీ, కళాకారులు గండమల్ల రాములు, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు, ఎన్నిక కోసం అడ్‌హక్ కమిటీ ఎన్నిక

- కోకన్వీనర్లుగా చింతకింది గణేష్, ఎర్రెడ్ల చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్







'వారం రోజుల వ్యవధిలోనే పూర్తిగా జర్నలిస్టుల కొత్త సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టడం, సభ్యత్వాలు పూర్తయిన తర్వాత పారదర్శకంగా స్క్రూట్నీ ప్రక్రియ నిర్వహించడం. అర్హతలను బట్టి సభ్యత్వాలను జారీ చేయడం. సభ్యత్వాల ప్రక్రియ పూర్తి తర్వాత అందరి సమక్షంలో అందరి ఆమోదంతో.నూతనంగా నల్ల గొండ ప్రెస్‌క్లబ్ ఎన్నిక ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఆదివారం అడ్‌హక్ కమిటీ ఏర్పాటైంది.అడ్‌హక్ కమిటీకో కన్వీనర్లుగా చింతకింది గణేశ్(సాక్షి,బ్యూరో)ఎర్రెడ్ల చంద్రశేఖర్‌రెడ్డి(10టీవీ స్టాఫ్ రిపోర్టర్), కోకన్వీనర్లుగా కో.కన్వీనర్లుగా మాధురి యాదగిరి(సూర్య బ్యూరో),దొమ్మాటి విజయభాస్కర్ (ఎన్‌టీవీ స్టాఫ్ రిపోర్టర్),గుండాల యాదగిరి (నమస్తే తెలంగాణ రిపోర్టర్), సభ్యులుగా రాతికింది అంజయ్య, (మన తెలంగాణ బ్యూరో), జిల్లా యాదగిరి, (ప్రజాపక్షం), బొడ్డు జనార్దన్‌రెడ్డి,(సాక్షి, ఎడిషన్ ఇన్‌చార్జి), కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి (నవతెలంగాణ సబ్‌ఎడిటర్), మదనా చారి (జనంవార్త), గంగాధర వెంక టేశ్వర్లు, (న్యాయం కావాలి),కన్నె బోయిన కనకయ్య, (మన తెలంగాణ ఫొటోగ్రాఫర్), చిలుముల నరేందర్, (సూర్య ఫొటోగ్రాఫర్), నత్తి ఉపేందర్ కుమార్(టీవీ5 కెమెరామెన్). ఆశ్వక్ అహ్మద్, (ఎత్తేహాద్, ఉర్దూ), బత్తుల రాజు (ఐ న్యూస్ కెమెరామెన్), బి.ప్రవీణ్‌కుమార్ (ఆంధ్రజ్యోతి సబ్‌ఎడిటర్) ఎన్నికయ్యారు.

అనుమానాస్పదంగా వివాహిత మృతి

- భర్త వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నదనే హత్య చేసారంటూ మృతురాలి తల్లితండ్రుల ఆరోపణ

నవతెలంగాణ-శాలిగౌరారం



అనుమానాస్పదంగా ఓ వివాహిత మృతి చెందిన ఘటన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. మృతురాలి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకారం గ్రామానికి చెందిన సూరారపు రాజుకు నార్కెట్‌పల్లి మండలం అమ్మానబోల్ గ్రామానికి చెందిన మాతంగి కరుణ(24)తో ఐదేండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సూరారపు రాజు మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని భార్య కరుణను నిత్యం వేధించే వాడని, దీంతో భార్య భర్తల మధ్యన తరచూ గొడవలు జరిగాయి. పెద్ద మనషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా పద్ధతి మార్చుకోవాలని రాజుకు సూచించారు. ఐనప్పటికి రాజులో మార్పు రాకపోగా వేరే యువతిని వివాహం చేసుకుంటానని కరుణను నిత్యం వేధింపులకు గురి చేసేవాడు. దాంతో భార్య భర్తల మధ్యన తీవ్ర మైన గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కరుణ నిద్రమాత్రలు మింగి చనిపోయినట్లు కరుణ తండ్రి మాతంగి నర్సయ్యకి రాజు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే ఆకారం గ్రామానికి చేరుకున్న కరుణ తల్లితండ్రులు తమ బిడ్డను మృతదేహాన్ని చూసి లబోదిబోమని గుండెలు పగిలేలా రోధించారు. శనివారం ఉదయం తమ కూతురు కరుణ మృతదేహాన్ని పరిశీలించిన తండ్రి ఆమె మెడ, ఛాతి కమిలి పోయి ఉండటంతో.. ఇది హత్యేనని భావించాడు. రాజు వివాహేతర బంధానికి అడ్డొస్తుందనే తమ కూతురును రాజు, కుటుంబ సభ్యులు కలిసి హత్య చేసారని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

పోరాటాల ద్వారానే ప్రజాసమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో పార్టీ శాఖ కార్యదర్శి చిలుముల కృష్ణయ్య, గంట వెంకన్న అధ్యక్షతన 20వ గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి, అమరవీరులకు సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలపై భారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు.బిజెపి ప్రభుత్వం మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ప్రశ్నించే శక్తులపైన, అభ్యుదయ వాదుల పైన దాడులు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నత్తనడకన అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం జాడలేవన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి అన్ని డిమాండ్ చేశారు ఆ పార్టీజెండాను సీనియర్ నాయకులు నంద్యాల రామిరెడ్డి గారు ఎగరవేశారు.. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు నాయకులు కక్కిరేణి రామస్వామి, చిలుమల రామస్వామి, గడగోజు రవీంద్రచారి.. హేమంతయ్య, రెడ్డి మళ్ళ బిక్షం, గద్దపాటి దశరథ, సుధాకర్,పోన్న అంజయ్య,అంతిరెడ్డి తోట్ల మల్లయ్య, తోట్ల యాదయ్య శ్రీను, అద్దంకి బిక్షం, రామస్వామి, మల్లేష్, సురేష్, బిరప్ప, రఘువరన్, సైదులు, సరిత అంజమ్మ, అశోక్, జ్యోతిబసు, నరేష్,మధు,రాములు, జనార్దన్ పాల్గొన్నారు.

నేడు సీఐటీయూ ఆధ్వర్యంలో బ్లాక్ డే

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నూతన కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ నేడు సోమవారం అన్ని పట్టణ మండల, పారిశ్రామిక కేంద్రాలలో కొత్త చట్టాల ప్రతుల దహనం,నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి తెలిపారు ఆదివారం స్థానికంగా లారీ డ్రైవర్ యూనియన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘాలు ఏర్పాటు చేసుకుంటారన్నారు.ముఖ్యంగా వారి సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు ప్రభుత్వం నుంచి అందే పథకాలు సౌకర్యాలు పొందేందుకు వీలుంటుందన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం అన్ని కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని వాటి ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తించకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కోమల నర్సింహ, సీఐటీయూ నాయకులు సత్యనారాయణ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై సీఎం చొరవ చూపాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.ఆదివారం మిర్యాలగూడలో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో ఆశ పెట్టుకున్నారని వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రధానంగా ఉద్యోగులకు రావల్సిన నాలుగు డియర్నెస్ అలవెన్స్‌లలో కనీసం దసరా కానుకగా కనీసం రెండు మంజూరు చేయాలని కోరారు. పండుగకు ముందు ప్రకటించి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వాటిపై ఉద్యోగ సంఘాలతో చర్చించి వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి అమలు పరిచేలా తగిన చొరవ చూపాలని చెప్పారు.ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపీ నాయక్, జంలా నాయక్, సైదా నాయక్,లాలు నాయక్, మక్లా నాయక్, రమేష్‌నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన పగిడిమర్రి వెంకటేశ్వర్లు పక్షవాతానికి గురై అతని భార్య కూడా అనారోగ్యంతో మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న వీబీఎస్ ఫౌండేషన్ సభ్యుడు దాసరి నినస్ తమ ఫౌండేషన్ తరపున తక్షణ సహాయంగా రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.మందులకు కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీబీఎస్ ఫౌండేషన్ మెంబర్ దాసరి నినస్, స్థానిక యువకులు రాకం సైదేందర్ (చిట్టి), అలుపూరి రామకృష్ణ, కారంపూడి శివ, మణి తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ బీఆర్ఎస్ కుటుంబాలకు కొండంత అండ

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కొండంత అండ అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన గువ్వల పెద్ద సైదయ్య పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారు..ఆయన ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం నుండి రూ.2లక్షలు మంజూర య్యాయన్నారు. మంజూరైన చెక్కును మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం లబ్ధిదారురాలైన గువ్వల లక్ష్మమ్మకు మాజీ ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసీ మాజీ వైస్‌చైర్మెన్ కుందూరు వీరకోటిరెడ్డి, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, మాజీ జెడ్పీటీసీలు కుర్రా సేవ్యానాయక్, అంగోతు లలిత హతీరాంనాయక్, నాయకులు కొత్త మర్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, పోలునాగార్జున, పిల్లి సింగన్న, మధు. శ్రీను, చిన్నా, కట్టెబోయిననాగరాజు, రమావత్ వినోద్, అంజనేయులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పెద్దవూర



మండల కేంద్రంలోని పంక్షన్ హాల్లో 2007-08 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో పని చేస్తూ బిజీగా ఉన్న వారంతా ఒక్కచోటికి చేరి ఆనాటి మధురానుభూతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు గుర్తు పెట్టుకొని గురువులను సన్మానించడం సంతోషంగా ఉంది. వారి బోధనలు మేము వి ద్యార్థులము వివిధ హెూదాలలో వున్నామంటే దానికి కారమణం ఉపాధ్యాయులే అని అన్నారు. తాము చదువు చెప్పిన ఉపాధ్యాయులను కలుసుకోవడం చాలా సంతోషకరమైన విషయం. అనంతరం అలనాటి ఉపాధ్యాయులను, పూర్వపు విద్యార్థులలో వివిధ హెూదాలో ఉన్న వారిని ఘన సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన పాటలు నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూన్ రెడ్డి రాంరెడ్డి, కర్నాటి మునిరెడ్డి, గుంటుక రామాంజి రెడ్డి, నక్కల గోవిందరెడ్డి, ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి, మూల శేఖర్‌రెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, సాలోమీ, రాములు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల పట్టణంలోని ఠాగూర్ విద్యాలయం 1998-99 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మెళనంను సామ లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులు జమీరోద్దీన్, అలెగ్జాండర్‌రెడ్డి, అంజనేయులు, జానకిరాంరెడ్డిలకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నల్ల నర్సిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేష్ రెడ్డి, చక్రపాణి, ఆశోక్, అరవింద్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఏసీపీ పరామర్శ

నవతెలంగాణ-చండూరు

ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన పుల్లెంల గ్రామానికి చెందిన పోలే రామశంకర్ కుటుంబ సభ్యులను, ఆదివారం రాచకొండ కమిషనరేట్ ఏసీపీ చెడుబుద్ధి మహేశ్వర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆయొక్క కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగి శివ, చెడుబుద్ధి మోహన్, ఇరిగి హరికాంత్, చెడుబుద్ధి అనిల్, లింగయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

పైసలు ఇస్తే పనైతుందా?

- నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు
- పట్టాదారురాలికి తెలియకుండానే మరొకరిపై భూమి రిజిస్ట్రేషన్
- న్యాయం చేయాలని డిమాండ్

నవతెలంగాణ-నలగొండ కలెక్టరేట్



నల్లగొండ తాసిల్దార్ కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారిందని విమర్శలు వెలువేత్తుతున్నాయి. ఇక్కడ అధికారులు, సిబ్బంది పైసలు ఇస్తే ఎలాంటి పనులైనా చక్కబెడతారని, ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద ఈజీగా మార్చి వేస్తారని పలువురు ఆరోపిస్తున్నారు. నల్లగొండ తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై లక్షల రూపాయల విలువైన భూములను పట్టాదారులకు తెలియకుండానే ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల భూవివాదాలకు తావు లేకుండా గత ప్రభుత్వం ధరణిని అమలులోకి తీసుకొచ్చింది.అయినా అక్రమాలకు అలవాటు పడ్డ కొంతమంది రెవిన్యూ సిబ్బంది అందులోని లొసుగులను ఆధారం చేసుకుని అక్రమాలకు పాల్పడుతూనే ఉన్నారు.దీంతో రైతులు న్యాయం కోసం తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే నల్లగొండ మండలం గుట్ట క్రింది అన్నారం గ్రామానికి చెందిన రైతు పూర్వ స్వరూప తనకు చెందిన 18 గుంటల భూమిని తనకు తెలియకుండానే తహసిల్దార్ ఇతరుల పేరుపై రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపిస్తోంది. గుట్ట క్రింది అన్నారం గ్రామ శివారులోని సర్వేనెంబర్ 44/ఆ1 లో 18 గుంటలు, 65/ఇ 1 లో 0.26 గుంటలు, 66/ఈ లో 0.0400 గుంటలు, 67/ఈ లో 0.30 గుంటల భూమిని బోధనపు నర్సిరెడ్డి వద్ద మొత్తం 1.11 ఎకరాల భూమిని డాక్యుమెంట్ నెంబర్ 5801/2008 ద్వారా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకుంది. అనంతరం ఇదే రైతు నుండి సర్వేనెంబర్ 37/ఆ 1 లో 0.1950 గుంటల భూమిని 2022 కొనుగోలు చేసింది. ఇందుకు గాను ప్రభుత్వం రైతు పూర్వ స్వరూప పేరుమీద మొత్తం 1.3050 ఎకరాల భూమి ఉన్నట్లు టి 2820040409 పాస్ బుక్ జారీ చేసింది. అయితే పూర్వ స్వరూపకు సర్వేనెంబర్ 44/ఆ 1 లో ఉన్న 0.1800 గుంటల భూమిని 22 ఆగస్టు 2024 న ఆమెకు తెలియకుండానే రెవిన్యూ అధికారులు గుట్ట క్రింది అన్నారం గ్రామానికి చెందిన మరో వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వ్యవహారంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది లక్షల రూపాయలను రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తి నుండి తీసుకున్నారని బాధితురాలు ఆరోపిస్తోంది.

భూమిని రిజిస్ట్రేషన్ చేసింది ఎవరు..?

ధరణి సాఫ్ట్ వేర్ అమలులోకి వచ్చిన తర్వాత భూమి అమ్మకందారు, కొనుగోలుదారు ఇద్దరు తహసిల్దార్ ఎదుట ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరపాలి. ఒరిజినల్ పట్టాదార్ పాసుపుస్తకం ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాలన్న నిబంధన ఉంది. కానీ ఇవేమీ పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు స్వరూప భూమిని ఇతరులపై ఎలా రిజిస్ట్రేషన్ చేశాడు అన్నది ఉన్నతాధికారులు విచారణ జరిపితే వాస్తవాలు బహిర్గతం అయ్యే అవకాశం ఉంది.

రెండు రోజుల్లో పరిష్కారం కావాలి...

విషయాన్ని బాధితురాలు స్వరూప గత సోమవారం కలెక్టర్ నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లింది. ప్రజావాణిలో లిఖితపూర్వకంగా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. విషయంపై స్పందించిన కలెక్టర్ తాసిల్దార్ శ్రీనివాస్ కు ఫోన్ చేసి రెండు రోజుల్లో సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అయినా కూడా సమస్య నేటికీ పరిష్కారం కాలేదు. అయితే బాధితులు మాత్రం కలెక్టర్ కంటే ముందు తాసిల్దార్ ను కూడా కలిసినట్లు పేర్కొంటున్నారు.

నా భూమి నా నాకు కావాలి..
పూర్వ స్వరూప (గుట్ట కింది అన్నారం)



నల్లగొండ తహసిల్దార్ లంచాలు తీసుకొని నా పేరు పై ఉన్న 18 గుంటల భూమిని నా ప్రమేయం లేకుండానే ఇతరుల పేరుపై రిజిస్ట్రేషన్ చేశాడు. నా భూమిని నాకు తెలియకుండా ఇతరుల పేరుపై ఎలా రిజిస్ట్రేషన్ చేశారని తహసిల్దారును అడుగితే నిబంధనల ప్రకారమే చేశానని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. విషయంపై గతంలో కలెక్టర్ ను కూడా కలిశాం.కలెక్టర్ నా బాధను అర్థం చేసుకొని అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన 18 గుంటల భూమిని రద్దుచేసి తిరిగి నా పేరు పై కి ఎక్కించాలి.

అప్పుడు డిలీట్ చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు...
శ్రీనివాస్ (తాసిల్దార్ నల్లగొండ)

సాదా బైనమ కింద సేల్ చేసుకున్నారు. 2018 లో 13బి అప్పటి తాసిల్దార్ ఇచ్చారు. పట్టేదారు మార్పు చేయడానికి అప్పుడు ఆన్లైన్ ఆప్షన్ లేదు. ఆప్షన్ లేకపోయేసరికి పాత పట్టేదారే కంటిన్యూగా ఉన్నారు. దాని ప్రకారం ఎవరైతే దరఖాస్తు చేశారో వాళ్ళే ఫీల్డ్ మీద ఉన్నారు. ఫీల్డ్ మీద మేమే ఉన్నామని ఆన్లైన్లోనే దరఖాస్తు పెట్టుకుంటారు. ఆన్లైన్లో 13బి కింద ఫిజికల్ గా పొజిషన్లో ఉంటే చేయవచ్చు. 13బి ప్రకారం సాదా బైనామా ప్రాసెస్ మొత్తం చేసి ఇచ్చారు. అప్పుడు డిలీట్ ఆప్షన్ లేదు. డిలీట్ ఆప్షన్ లేకపోయేసరికి ఇలా జరిగింది. అప్పుడే వాస్తవానికి డిలీట్ చేయాలి. అప్పుడు డిలీట్ చేస్తే ఇప్పుడు ఈ సమస్య వచ్చేది కాదు. 13బి ఇచ్చారంటే బాధాప్త అందులో ఆమె సంతకం ఉంటుంది. 18 గుంటలు ఇచ్చింది అనేది అందులో ఉంటుంది.ఇప్పుడు అన్ని ఇలాగే వస్తున్నాయి. అప్పుడు అమ్మినామని.. ఇప్పుడు అమ్మలేదని చెబుతున్నారు.

బుచ్చమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య అత్త పోలగోని బుచ్చమ్మ దశదిన కార్యక్రమం మండల పరిధిలోని దాసరిగూడెంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని పోలగోని బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య వడ్డేగోని నరసింహ, ప్రజ్ఞాపురం శివ శంకర్, కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బడి, గుడి నిర్మాణానికి సహకరిస్తా: ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని ఊట్కూరు గ్రామంలో నిర్వహించనున్న శివాంజనేయ దేవాలయం నిర్మాణానికి సహకరిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం ఊట్కూరు గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు ఎమ్మెల్యే వీరేశం ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుట్టిన ఊరిలో గుడి బడి నిర్మించి ఆధ్యాత్మికతను, విజ్ఞానాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.

లింగయ్యకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ డివిజన్ మాదిగ ఉద్యోగల సంఘం మాజీ అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు వంటేపాక లింగయ్య పక్షవాతానికి గురవడంతో వారిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ 4వ వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ డిజిటల్ సభ్యత్వ నమోదు పట్టణంలో విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | సెప్టెంబర్ 23, 2024 | www.navatelangana.com

తృటిలో తప్పిన పెను ప్రమాదం

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కారు కిందపడిన భిక్షాటన చేసే వృద్ధురాలు



నవతెలంగాణ-కోదాడరూరల్

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు క్రింద భిక్షాటన చేసే వృద్ధురాలు పడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ముగిసిన అనంతరం. కారును ఆర్ఎస్ ప్రవీణ్ కోసం తీస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన బిక్షాటన చేసే నడవలేని వృద్ధురాలు రోడ్డుపై చేతులతో చిన్నగా జరుగుకుంటూ వస్తున్న క్రమంలో కారు ముందుకు రావడంతో గమనించని డ్రైవర్ వృద్ధురాలి చీర పైకి ఎక్కించాడు. దీంతో అక్కడున్నవారు గట్టిగా కేకలు వేయడంతో సడన్ బ్రేక్ వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేకపోతే ఆమెకు పెను ప్రమాదం జరిగేదే అని పలువురు తెలుపుతున్నారు. ఏది ఏమైనా పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సీపీఐ(ఎం) నాయకునికి పరామర్శ



నవతెలంగాణ-చిలుకూరు

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు పార్టీకి యనలేని సేవలు అందించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు అనారోగ్య కారణాల వలన హైదరాబాదు నుండి ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయన ఇంటి దగ్గరకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీకి ఆయన సేవలు ఇంకా అవసరం ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుండి సిపిఎంలో క్రియాశీలకంగా ఎదిగారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ మండల నాయకులు మలుగూరి నాగరాజు తదితరులు పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

- అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలనీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురంలో చెరుకు సత్యం అధ్యక్షత నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామశాఖ 9వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే విషయం పక్కనపెట్టి, ప్రజల దృష్టి మళ్లించుటకు జమిలి ఎన్నికలను ముందుకు తీసుకొచ్చినదన్నారు. జమిలీ ఎన్నికలు అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే అని,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.



ఇటీవల చేసిన రైతుల రుణమాఫీ అందరికీ వర్తించలేదని,అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పార్టీ విస్తరణకు శాఖలు గుండెకాయ లాంటివని అందుకే ప్రతి పార్టీ సభ్యుడు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరినారు. అమరుడు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అమరవీరులు వీరవోలు సంజీవరెడ్డి, అనంతుల శ్రీరాములు, బోడ మైసయ్య స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అనంతుల అంజయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నూతన కార్యదర్శిగా జనగం సత్తయ్య, సహాయ కార్యదర్శిగా నర్రా అంజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్, మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి, శాఖ కార్యదర్శి జనగం సత్తయ్య, మండల నాయకులు పొదిల అంజయ్య మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హక్కుల సాధనకు గళం విప్పాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మునగాల

మహిళలు తమ హక్కుల సాధనకు గళంవిప్పి ముందుకు సాగాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. ఆదివారం ఐద్వా మండల మహాసభ అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1936లో ఈ సంఘాన్ని స్థాపించి మహిళా హక్కులపై గలమెత్తి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుందని గుర్తుచేశారు. మహిళగా శ్రామికు రాలుగా పౌరులుగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడుతూ ఉద్యమాలు నిర్వహిస్తుందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల సభ్యత్వంతో అన్ని జిల్లాల్లో శాఖలు ఏర్పడి స్త్రీలపై పెరుగుతున్న హింస వివక్షత అసమానత అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. స్త్రీల హక్కుల కోసం ఐద్వా నిర్విరామం గా కృషి చేస్తుందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న ఐపిసి 498 ఏ సెక్షన్, ఆస్తి హక్కు జాతీయ రా ష్ట్ర మహిళా కమిషన్ స్థానిక సం స్థల రిజర్వేషన్లు,సమాన పనికి స మాన వేతనం చట్టం అమలు చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను అమ లు చేయాలని.ఉపాధి హామీ ప నులకు నిధులను వెంటనే విడు దల చేయాలని కోరారు.ఈ మహా సభలకు ఐద్వా జిల్లా అధ్యక్షులు ఎలుగురి జ్యోతి, కార్యదర్శి మేక బోయిన సైదమ్మ హాజరైనారు. మహాసభల అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.మండల అఖిలభారత ప్రజా తంత్ర మహిళా మహిళా సంఘం మూడవ మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు అధ్యక్షురాలుగా బచ్చలకూర మంగమ్మ, కార్యదర్శిగా జూలకం టి విజయలక్ష్మి మరో16 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జ్యోతి, నాగేశ్వరామ్మ, ఎస్కే కాజాబి, విమల, లింగమ్మ, వెంకట కోటమ్మ, బక్కమ్మ పా ల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-మునగాల

నడిగూడెం మునగాల మండల కేంద్రాల్లో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సహాయ వంట మనుషులు స్వీపర్ పోస్టులకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మునగాలలో సహాయ వంట మనిషి మరియు స్వీపర్ స్కావెంజర్ పోస్టు, నడిగూడెంలో సహాయ వంట మనిషి పోస్టులు కాళిగా వున్నాయన్నారు. ఈ నెల 23 నుండి 25 వరకు దరఖాస్తు చేసుకోగలరని చెప్పారు. దరఖాస్తుదారులు 18 నుండి 45 సంవత్సరాలలోపు కనీసం ఏడవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. దరఖాస్తులను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేయాలని కోరారు.

కోతులు, కుక్కల సమస్యతో ప్రజలు బెంబేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని అనంతారం గ్రామంలో ఓ పక్క కుక్కలు, మరోపక్క కోతులు.. జనాలను బెంబేలెత్తిస్తున్నాయి. బజారుకు వెళ్దామంటే చిన్న పెద్ద, ముసలి ముతక తేడా లేకుండా కుక్కలు, కోతులు బజారులో స్వైర విహారం చేస్తూ దాడికి పాల్పడుతున్నాయి. గ్రామాల్లో కుక్కల కోతుల బెడద నుండి ప్రజానీకాన్ని కాపాడాలని విజ్ఞప్తులు వెలువెత్తుతున్నాయి. ఏది ఏమైనా వణ్య ప్రాణుల చట్టాన్ని విభేదిస్తూ, ముమ్మాటికి ప్రజల్లో దాడులు చేస్తూ భయ బ్రాంతుల గురి చేస్తున్న కోతి, కుక్కల బెడద నుండి కాపాడాలని అధికారులను ప్రజా ప్రతినిధులను పలుమార్లు వేడుకొనడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.

పెన్‌పహాడ్: మండలంలోని వివిధ గ్రామాలలో కుక్కల, కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. కోతులు, కుక్కలు గుంపులు, గుంపులుగా పల్లెల్లో స్వేరవిహారం చేస్తుండటంతో గ్రామాల్లోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పల్లెల్లోని ప్రజలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఒక్కరు వెళితే దాడి చేసే అవకాశం ఉండటంతో మరొకరి సహాయంతో బయటకు వెళ్ళవలసిన దుస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు వీధులలో వెళ్తే వాటి వెంట పడుతున్నాయి. దీంతో వారు అదుపుతప్పి కింద పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కల, కోతుల నివారణకు చర్యలు చేపట్టాలని పల్లెలలో ప్రజలు కోరుతున్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి నిత్యవసర సరుకులు ఏర్పాటు చేశారని వాటిని పంపిణీ చేశామన్నారు. ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి శాయశక్తుల కృషి చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు అందరితో సమీక్షలు నిర్వహిస్తూ సహాయం చేయాలని దృఢ సంకల్పంతో నిరంతరం కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సీతారామరెడ్డి, వెంకటాచారి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శరభయ్య, రెడ్డిపూడి అనంత రామయ్య, శెట్టి పూర్ణచంద్రరావు, శెట్టి నాంచారయ్య, డైరెక్టర్ శెట్టి శ్రీనివాసరావు, చేప తిరపయ్య, చేతుల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని విలేకరుల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మల్లెపాక కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సీనియర్ పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎస్ కే చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా బానోతు రాములు నాయక్, కార్యదర్శిగా బాకి శ్రీనివాస్, కోశాధికారిగా లింగాల సురేష్, సహాయ కార్యదర్శులుగా కళాశ్రీ ప్రవీణ్,కొమ్ము ప్రవీణ్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా నెల్లుట్ల రాజు, అధ్యక్షులుగా బైరబోయిన వెంకటేశ్వర్లు, కందుకూరి లక్ష్మయ్య, చోల్లేటి రాములు, రెహమాన్ అలీ, నిమ్మల వీరన్న, సందీప్ కార్యవర్గ సభ్యులుగా మద్దెల మల్లేష్, గూడ నాగరాజు, క్రిష్ణ, మల్లేష్, పోరెళ్ల వెంకన్న, మహేష్ తదితరులు ఎన్నికయ్యారు.

తోటి జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల కేంద్రానికి చెందిన బోయిల్ల చంద్రశేఖర్ ఆత్మకూర్ ఎస్ లో నమస్తే తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు గా పని చేసి అనారోగ్యంతో మృతి చెందాడు .ఆదివారం మండల కేంద్రంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన తోటి జర్నలిస్టులు విరాళాలు సేకరించి 1లక్ష 8 వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 15 సంవత్సరాలు గా పనిచేసి పత్రిక పరంగా మండలంలోని ప్రజలకు సేవలు అందించారని సేవలను కొనియాడారు .మృతునీ కుటుంబానికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భూపతి రాములు ,జలగం మల్లేష్, జంగా జానయ్య మడ్డి మల్లేష్, సుందర్, ఎరుకల సైదులు, మేడి కృష్ణ, జెల్లా రాములు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సేవలను మరింత విస్తరిస్తాం

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిరోధించాలి
- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్



నవతెలంగాణ-సూర్యాపేట

సమాజ సేవలో గ్రీన్‌క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన గ్రీన్ క్లబ్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తేనే ముందు తరాలకు భవిష్యత్ బాగుంటుందని తెలిపారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక రోజుల్లో మొక్కలను నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశనుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారు న్యాయవాది శశిధర్, పీఆర్ఓ గండూరి కృపాకర్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, వ్యాపారవేత్త ముప్పారపు నాగేశ్వరరావు, రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, చల్లా లక్ష్మీకాంత్, రాచర్ల కమలాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రవణ్, రిటైర్డ్ లెక్చరర్ పోతుగంటి లక్ష్మీనారాయణ, యోగా గురువు చాడపాపిరెడ్డి, భాస్కరాచారి, కక్కిరేణి చంద్రశేఖర్ , పబ్బతి వేణుమాధవ్, కొత్త మల్లికార్జున్, గుండా ఉపేందర్, తికుళ్ళ సాయిరెడ్డి, నరేందుని విద్యాసాగర్ రావు, కందిమల్ల రమేష్, దారం శ్రీనివాస్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి శ్రీనివాస్, కర్నాటి నాగేశ్వరరావు, బిక్కు మల్ల ఉపేందర్, బాలకృష్ణ, చలపతిరావు,శ్రీదేవి, పద్మ, హేమమాలిని, పవిత్ర పాల్గొన్నారు.

చదువుతోనే జీవితాల్లో మార్పు



- నిత్యావసరాల పంపిణీ అభినందనీయం
- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-కోదాడరూరల్

చదువు వల్లనే జీవితాలు మారుతాయని స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వరద తాకిడికి గురైన కూచిపూడి తొగర్రాయి గ్రామాలలో బాధితులను పరామర్శించి స్వేరోస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో తిరుగుతున్నప్పుడు అనేకమంది ఇండ్లు కూలిపోయి ఉన్నాయని, పుస్తకాలు పత్రాలు తడిచిపోయి అవి ఇప్పటివరకు ఆరలేదన్నారు. తొగర్రాయి గ్రామంలో చెడపంగు రవికుమార్ వరదలో కొట్టుకుపోతున్న ఇద్దరు వ్యక్తులను రక్షించారని తెలిపారు. చదువు పైనే దృష్టి పెట్టాలి. చదువు శాశ్వతం చదువుని ఎవరు దొంగలించలేరు. చదువు నుంచి వచ్చే అవకాశాలను ఎవరు దొంగలించలేరు అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రెండు గ్రామాలలో దాదాపు 250 కుటుంబాలకు 10 కేజీల బియ్యం, పప్పు నూనె గోధుమపిండి పంచదార ఉప్పు పసుపు కారం తదితర 10 సరుకులను, గృహాలను తీవ్రంగా నష్టపోయిన వారికి పరుపులను, మొత్తంగా రెండు గ్రామాలలో దాదాపు 7 లక్షల విలువచేసే వస్తువులను పంపిణీ చేసినట్లు స్వేరోస్ నెట్వర్క్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య తెలియజేశారు. ఈ కష్ట సమయాన్ని దిగమింగుకొని భవిష్యత్తులో మీ తలరాతలు మార్చేలా బిడ్డలను గొప్ప వారిగా తీర్చి దిద్దుకోవాలని అప్పుడే సమాజ తలరాతను మార్చే వ్యక్తులను తయారు చేసిన వారవుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీరియస్ నెట్వర్క్ వైస్ చైర్మన్ బాల ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరన్న, చెరుకుపల్లి కిరణ్, మచ్చా నరసయ్య, మైలారం జగన్, వీరస్వామి, నాగార్జున, లక్ష్మణ్, సునీత, కనకతార, పద్మ, ధనమ్మ, అంబేద్కర్, శాంసన్ పాల్గొన్నారు.

బాలలంతా విద్యాలయాల్లో ఉండాలి

- చైల్డ్ లేబర్ రాష్ట్ర కన్వీనర్ సలీంపాషా

నవతెలంగాణ-కోదాడటౌన్

బాల బాలికలందరూ విద్యాలయాల్లో ఉండాలని క్యాంపెనింగ్ ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్ రాష్ట్ర కన్వీనర్ మహమ్మద్ సలీం పాషా అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో పౌరసంస్థలు, వర్తక యూనియన్స్, మరియు ఇతరుల పాత్ర అనే అంశంపై ఆదివారం పెన్షనర్ భవనంలో సీఏసీఎల్ గమనం స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అంకతి అనసూర్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. 1989లో ఈఎస్ఏ జనరల్ అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. బడి బయట పిల్లలు ఉండరాదని బాలల అక్రమ రవాణాను అరికట్టాలని, ఎక్కువగా బీహార్ లాంటి రాష్ట్రాల నుండి వచ్చినటువంటి కుటుంబాల పిల్లలు బీడీ బేకరీ రైస్ మిల్స్ కొన్ని కారణాల వల్ల, సిమెంటు, బీడీ, బేకరీ, హెూటల్స్ లాంటి కార్ఖానాల్లో పనిచేస్తున్నారని, వారి కుటుంబాలు పేదరికంలో నిరక్షరాస్యత వీటి కారణంగా పిల్లలని బడికి పంపకుండా పనికి పంపుతున్నారని వారన్నారు ఇలాంటి ఇలాంటి వారికి ప్రభుత్వం చేయూతనిచ్చి వారి కుటుంబాల్లోనే పిల్లలను బడిబాటబట్టే ప్రయత్నం చేయాలని వారు అన్నారు. అంకతి అనసూయ మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల్లో బాల కార్మికులు ఇంకా నూటికి 30 శాతం మంది ఉన్నారని అలాగే వీరు కార్మికులుగా మారటానికి వారి కుటుంబాల ఆర్థిక వెసులుబాటు నిరక్ష రాస్తే కారణమని వారన్నారు. ఈ సెమినార్ ఉద్దేశించి ఫర్ యాక్షన్ డెవలప్మెంట్ సంస్థ హరి ప్రసాద్ గారు, శ్రీనివాస్ వెంకటేష్ అలాగే జన విజ్ఞాన వేదిక చందా శ్రీనివాస్ గారు టీచర్ బడుగుల సైదులు గారు టీచర్ బంగారు నాగమణి గారు సోషల్ వర్కర్ 8డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి దుస్తుల సృజన రిటైర్డ్ టీచర్స్ స్వామి గారు హ్యూమన్ రైట్స్ శివ పార్వతి సోషల్ వర్కర్ మునీర్ తిరుమలగిరి విజయ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని మాట్లాడారు.



కలుషితమైన రాజకీయాలను ప్రక్షాళన చేయాలి



- తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్

నవతెలంగాణ-చివ్వెంల

ఎన్నికల్లో డబ్బు, మద్యం, అవినీతిమయ కలుషిత రాజకీయాలను ప్రక్షాళన చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కుంట్ల ధర్మార్జున్ అన్నారు. ఆదివారం చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ ప్లీనరీలో ఆయన మాట్లాడారు. అక్రమ మార్గాల్లో డబ్బులు సంపాదించి ఎన్నికల్లో ఖర్చు చేస్తూ మళ్లీ డబ్బులు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఈ సాంప్రదాయక రాజకీయ నాయకత్వాన్ని పక్కకు తప్పించి స్వచ్ఛమైన రాజకీయాల కొరకు పారదర్శతో కూడిన పరిపాలన కొరకు యువతను ప్రోత్సహించి గ్రామస్థాయి నుండి అన్ని చట్టసభలలో యువత క్రియాశీలకంగా ఉండేటట్టుగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులుగా ధరావత్ సుమన్ నాయక్, ఉపాధ్యక్షులుగా బలుగురు గోపి, కార్యదర్శిగా జగన్ యాదవ్, రైతు జన సమితి మండల అధ్యక్షులుగా మూడు మన్సూర్ నాయక్, యువజన సమితి మండల అధ్యక్షునిగా రెడ్యానాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎర్ర వీరన్న, పేరాల ప్రశాంత్, దప్పు గోపి, కుంచం చంద్రకాంత్, వీరేష్ నాయక్, పానుగోటి సూర్యనారాయణ, బచ్చలకూరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) లక్ష్యం

నవతెలంగాణ-చిలుకూరు



నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహరావు అన్నారు. ఆదివారం మండలంలోని ఆచార్యులగూడెం గ్రామంలో నిర్వహించిన పార్టీసమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వలన దేశంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోతుందన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసపై ఆందోళన వ్యక్తం చేశారు. కులమత ప్రాంతీయ విభేదాలను రెచ్చగొడుతున్న విధానాలను తప్పుపట్టారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 100 రోజులలో 6 గ్యారంటీలు పూర్తిచేస్తామని అమలు చేయలేక పోయిందన్నారు. వీలైనంత త్వరగా అమలు చేయాలని లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు బెదవలు గ్రామ కార్యదర్శి పిల్లి వీరమల్లు ఆచార్లగూడెం గ్రామ శాఖ కార్యదర్శి గట్టు లింగయ్య చంద్రయ్య సురేషు లక్ష్మి బొడ్డుపల్లి సైదులు నాగేశ్వరావు పాల్గొన్నారు.

గోదావరి జలాలకు పూజలు



నవతెలంగాణ-మోతె

మండలానికి చేరుకున్న గోదావరి జిల్లాలకు మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామం సమీపంలో ఉన్న 71 డిబిఎం ప్రధాన కాలువ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జలాలలో పసుపు కుంకుమ పూలు చల్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మండల శ్రీను సిరికొండ గ్రామ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి సత్తిబాబు నామవరం మాజీ సర్పంచి మట్టి పెల్లి వెంకన్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ బట్టి పెల్లి సైదులు బొడ్డు వెంకన్న కారింగుల రవి కారింగుల సైదులు నరసయ్య పాల్గొన్నారు.

'అండర్ పాస్‌ను అడ్డుకుంటాం'

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట-జనగాం హైవే పైన ఏర్పాటు చేసే అండర్ పాస్‌ను ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను పణంగా పెట్టైనా అడ్డుకుంటామని అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారం చేసుకునే ఎంతోమంది జీవితాలు అండర్ పాస్ నిర్మించడం వల్ల అంధకారమైపోతాయన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో అడ్డుగోడ కడితే అభివృద్ధి ఆగమవుతుందన్నారు. వలిగొండ నుండి తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయని, తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లుగా ఉంటుందని తెలిపారు. అండర్ పాస్ తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, చిరు వ్యాపారుల సుమారు 500 కుటుంబాలు, ఆయా షాపులలో పనిచేసే మందితో కలిపి 1000 కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, మూల రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీను, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, ఎస్. కొండల్ రెడ్డి, కందుకూరి సోమన్న, రాంబాబు, భాస్కర్, మధు, నాని, కందుకూరి ప్రవీణ్, అనగందుల మల్లేష్ పాల్గొన్నారు.

అవయవ దానం.. ప్రాణదానం

- అవయవ దాన సేవా సంస్థ రాష్ట్ర ఐక్యవేదిక కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం



నవతెలంగాణ-సూర్యాపేట

అవయవదానంతో పదిమందికి ప్రాణదానం చేసినటువంటి పరమార్థం కలుగుతుందని అవయవదానం చేయడం వల్ల మరణించినా.. పరుల శరీరాలలో జీవించవచ్చని అవయవ దాన సేవా సంస్థ రాష్ట్ర ఐక్యవేదిక కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం అన్నారు. స్పందన శరీర అవయవ దాన సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వికాస్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అవయవదాన సంస్థల ఐక్య కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రెయిన్ డెడ్ వ్యక్తుల నుంచి కళ్ళు కాలేయము ఊపిరితిత్తులు, కిడ్నీలు సేకరించి కాలేయ వ్యాధిగ్రస్తులు, డయాలసిస్ రోగులు, తదితరులకు మార్పిడి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త జాతీయ ఉత్తమ విశ్రాంత ఉపాధ్యాయ వార్డు గ్రహీత గుండా రమేష్ గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి హెచ్ పిచ్చి రెడ్డి, వరంగల్, కరీంనగర్, గోదావరిఖని, మిర్యాలగూడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన శ్రవణ్ కుమార్, లింగమూర్తి, ఉద్యమ నేతలు రమణాచారి, న్యాయవాదులు తల్లమళ్ల హసేన్, గుండ్రాల అశోక్, బికుమాలు ఉపేందర్, పసుమర్తి కృష్ణమూర్తి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. చివరగా శరీర అవయవదాతలుగా అంగీకారం తెలిపిన 20 మంది స్ఫూర్తి ప్రదాతలను సంస్థ ఘనంగా సత్కరించింది.

మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా చైతన్య మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనచైర్మెన్‌గా అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్‌గా పచ్చిమట్ల మదార్, డైరెక్టర్లుగా తాండ పాండురంగం, ఎగ్గిడి యాదగిరి, చిలుక కిష్టయ్య ,సిల్వర్ బాలరాజు, మాడోత్ విట్టల్‌నాయక్, మహమ్మద్ నసీరుద్దీన్, ధీరావత్ పట్టునాయక్, పురుచుల జహంగీర్, మోతే మైసయ్య, ఎం.మల్లేష్, సముద్రాలసత్యనారాయణ, ఇల్లందుల మల్లేశం, మార్కెట్ కార్యాలయంలో ఆదివారం పదవి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. జిల్లా మార్కెట్ అధికారి సబిత, మార్కెట్ కార్యదర్శి పద్మజల సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయకార్యదర్శి దివ్య, సూపర్‌వైజరు శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

సోమవారం | సెప్టెంబర్ 23, 2024 | www.navatelangana.com

చేనేత కార్మికుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి కాలనీలో నివసిస్తున్న నిరుపేద చేనేత కార్మికుడు బండారు జంగయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యం కారణాలతో మృతి చెందాడు.కాగా ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం భిక్షపతి, పద్మశాలిఆధ్వర్యంలో జంగయ్య, కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయం కింద రూ.2500డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. వారి కుటుంబానికి మన పద్మశాలి కుల బంధువులు తగిన సాయం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర చేనేత విభాగం ఉపాధ్యక్షుడు కోసం కన్నయ్య గుండుప్రసాద్, నల్ల యాదగిరి,జిల్లా రవీందర్,తాటి లక్ష్మణ్,వంగరిరాములు, వేముల నరసయ్య, కొక్కుల సత్యనారాయణ, ఏలూరి మచ్చగిరి,పోచంరాజు, పెండెంరాజారాం, వంగరి యాదగిరి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

ప్రపంచ పటంలో తెలంగాణను నిలబెట్టేందుకు కృషి

- రైతులు ప్రభుత్వవనరులను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మలనాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రపంచ పటంలో తెలంగాణను నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకుగాను లక్ష్మీనర్సింహాస్వామి ఆశీస్సులు ఉండాలని ఈరోజు దర్శించుకున్నామని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఆదివారం వారు యాదగిరిలక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో రైతులు సుభిక్షంగా బతుకుతు న్నారన్నారు.దేవుని క్షేమంతో వానలు సమృద్ధిగా కురిశాయన్నారు.వచ్చే నాలుగేండ్లతో పాటు మరో ఐదేండ్లు కాంగ్రెస్ అధికారంలో



ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,నార్మాక్స్ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈరసారపు యాదగిరి, గుండ్లపల్లి భరత్, ముఖ్యర్ల మల్లేశం, చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

స్వామివారి సన్నిధిలో ప్రముఖులు

యాదగిరి లక్ష్మీనర్సింహాస్వామిని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వర్‌రావు,ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శ్రీ స్వామి వారి దర్శనార్థం దేవస్థానానికి వచ్చారు.. దేవస్థాన ఈ.ఓ భాస్కర్‌రావు వారికి అఖండ దీపారాధన పూజ నిర్వహించి మొక్కులు సమర్పించారు.మొదటగా స్వామి వారి ధ్వజ స్తంభాన్ని దర్శించుకొని, అంతరాలయంలో అర్చనాది పూజా కార్యక్రమములు నిర్వహించారు. దర్శనానంతరం వేదమంత్రాలతో వేదాశీర్వచనం నిర్వహించారు.ఆశీర్వచనం అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కర్‌రావు స్వామి వారి ఫోటో,ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమములో కలెక్టర్ హనుమంత్ కె.జెండగే, డీసీపీ రాజేశ్ పాల్గొన్నారు.

అధ్యక్ష తరహా పాలనకు బీజేపీ ప్రయత్నం

- అమరుల స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేయాలి
- జమిలి ఎన్నికలు రాజ్యాంగవిరుద్ధం
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జమిలి ఎన్నికలంటూ కుట్ర చేస్తూ అధ్యక్ష తరహా పాలన తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్ విమర్శించారు. మండలకేంద్రంలోని మత్స్యగిరి నర్సింహాస్వామి ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ పట్టణ కమిటీ 17వ మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలీ ఎన్నికల పేరుతో భారత ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువల్ని ధ్వంసం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఒకే దేశం -ఒకే ఎన్నిక పేరుతో ప్రజలను గందరగోళపరిచే కుట్ర చేస్తుందన్నారు.భారత దేశం అనేక విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉన్నదని, ఆయా రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఎన్నికలు జరుగుతాయని, మధ్యలో ప్రభుత్వాలు రద్దవుతాయి, ఉప ఎన్నికలు వస్తుంటాయి కానీ ప్రభుత్వ అనాలోచిత చర్యతో ప్రజాస్వామిక విలువలు ధ్వంసమవుతాయన్నారు.ఆర్ఎస్ఎస్ వ్యక్తిగత ఎజెండాను దేశం మీద రుద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. జమిలీ ఎన్నికల కుట్రను దేశ ప్రజలు తిరస్కరించాలన్నారు.మతవాదులు అసత్య ప్రచారాలతో ప్రజల మధ్య అగాధాలు సృష్టిస్తున్నారని, దేశ లౌకిక విధానాన్ని, ప్రజాస్వామ్య విలువల్ని కాపాడాల్సిన బాధ్యత వామపక్షవాదులమైన మన అందరిపై ఉందన్నారు.అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తూ వాస్తవికతను ప్రజలకు తెలియజేయాలని, పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.



ఇంతకుముందు పట్టణ మహాసభ సందర్భంగా సీనియర్ నాయకులు పాల్వంచ శంకరయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ(ఎం) పట్టణ నూతనశాఖ కార్యదర్శిగా మునికుంట్ల లెనిన్, సహాయ కార్యదర్శగా కందుల హనుమంతు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గాదె నరేందర్, మండల కమిటీ సభ్యులు మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు, బావాండ్లపల్లి బాలరాజు, నాయకులు గొరిగే సోములు, పాల్వంచ జగతయ్య, ఆముద ఆంజనేయులు, పాల్వంచ లక్ష్మీ, బావాండ్లపల్లి సత్యం, లలిత, రూపవతి, గంజి అశోక్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలను తిప్పికొట్టండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఒక దేశం ఒకే ఎన్నిక పేరుతో మోడీ ప్రభుత్వం ముందుకు తెస్తున్న ప్రమాదకరమైన ఎత్తుగడలను ప్రజలందరూ వ్యతిరేకించి ఐక్యంగా తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి మండలపరిధిలోని హన్మాపురం గ్రామంలో సీపీఐ(ఎం) 9వ మహాసభ గ్రామ నాయకులు బండి శ్రీనివాసు అధ్యక్షతన జరుగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కోవింద్ కమిటీ సిఫారసులను అమలు జరిగితే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ దెబ్బతింటున్నదన్నారు.ఈ విధానం వల్ల లోక్‌సభ ఎన్నికతో పాటు నిర్వహించేందుకు వీలుగా కొన్ని శాసన సభల ఆయుష్షును కుదించేలా ఈ ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.ఇవన్నీ కూడా రాజ్యాంగంలో నిర్దేశించిన ఐదేళ్ల పదవీ కాలానికి తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రజల హక్కును కాలరాయడమే నేనీ ఆవేదన వెలిబుచ్చారు. అన్ని పంచాయతీలు, మున్సిపల్ సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన సమాఖ్యవాదంపై దాడి తప్ప మరొకటి కాదని ఇది విపరీతమైన కేంద్రీకరణకు దారితీయడమే గాక, వికేంద్రీకరించబడిన స్థానిక సంస్థల నిర్ణయాధికారాన్ని హరిస్తుందని విర్శించారు.పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ హన్మాపురం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లను వెంటనే ఏర్పాటు చేయడానికి వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.వడపర్తి కత్వను వెడల్పు చేసి ఈ ప్రాంతా రైతాంగానికి సాగునీరు అందించాలని దీని సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ ప్రారంభానికి ముందు జెండాను సీనియర్ నాయకులు రాచమల్ల నర్సింహ ఆవిష్కరించారు. ఈ మహాసభలో మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మి, సభ్యులు దయ్యాల మల్లేష్, తెలుజూరి మాణిక్యం, తోటకూరి అయిలయ్య కుసుమమాధవ్, రంగ సాయినాథ్, బాల్ద మల్లయ్య పాల్గొన్నారు.



శ్రీ ఆర్‌కే హాస్పిటల్, చావాఫౌండేషన్ 112వ ఉచిత వైద్య శిబిరం

- పదేండ్ల కృషికి దక్కిన గౌరవం
- పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి ఆదివారం, భువనగిరి పట్టణంలోని శ్రీఆర్కే హాస్పిటల్, చావాఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 112వ ఉచిత వైద్య శిబిరానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ వ్యవసాయ సహకార, చేనేత శాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మంత్రులు మాట్లాడారు.ప్రజాప్రతినిధులుగా మా పదవీకాలం ఐదేండ్లు మాత్రమే కానీ డాక్టర్ మాత్రం పదేండ్లుగా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నారు.అది కూడా తన సొంత ఖర్చుతో ఇటువంటి డాక్టరు చాలా అరుదుగా ఉంటారని, వారి సేవగుణం చాలా ఉన్నతమైనదన్నారు.ఇది ఇలాగే కొనసాగిస్తూ మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ వారికి కావాల్సిన వైద్యం అందించాలన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పదేండ్లుగా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈరోజు తమ ఈ ఉచిత వైద్య శిబిరానికి ఇంతమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.గవర్నమెంట్ కూడా ప్రజల ఆరోగ్యంపై దృష్టి తీసుకొని వారికి పెన్షన్‌తో పాటు ఆరోగ్య బీమా కూడా అందించాలని కోరారు.శిబిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు క్యాంపు ఆర్గనైజర్ బాలరాజు, అనిల్ తెలిపారు.ఈ శిబిరంలో ఆస్పత్రి సిబ్బంది, కేర్ ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్‌యాదవ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలోని కొత్త కాలనీలో తాళ్లపల్లి వెంకటేష్ ఇటీవల మరణించారు.ఆదివారం గౌటే ఫౌండేషన్ చైర్మెన్ గౌటి లక్ష్మణ్ 5వేల రూపాయల ఆర్థిక సాయం చేసి కుటుంబాన్ని పరామర్శించారు. చెలిమిడి వెంకటేష్ రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్రగోకుల జస్వంత్, కొత్త కనకయ్య, గౌటే రాజు చింతల దాస్, రామ్ గళ్ళ శీను, కోయ మధు, తాళ్లపల్లి ప్రవీణ్, మేకల ప్రసాద్, మామిడి చంద్రమౌళి, సిరిపంగ నరసింహులు, దొంతి రమేష్ వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, గౌటేకృష్ణ,గౌటే అరుణ్, గౌటేభాస్కర్,చిన్న, పుల్లంగారి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కుర్రారం వాసి మృతి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన జూ కంటి చిన్న ఐలయ్య ఆదివారం భువనగిరి సమీపంలోని హైవే రోడ్డుపై ప్రమాదవశాత్తు మృతి చెందాడు.తన బావ రావుల బీరయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యూ టర్న్ చేసుకునే క్రమంలో అదే సమయంలో వేగంగా కారు వచ్చి ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన చిన్న ఐలయ్యను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.భువనగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాగునీటిపై సమీక్షలు తప్ప ..ఆచరణలో శూన్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సాగునీటిపై సమీక్షలు తప్ప..ఆచరణలో శూన్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు విమర్శించారు. జిల్లాకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం చొప్పరి సత్తయ్య అధ్యక్షతన నిర్వహించగా పార్టీ మండల, పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని 17 మండలాలలో సాగునీటి విషయంలో పూర్తికాని రిజర్వాయర్లు బునాదిగాని కాలువ, గంధమల్ల రిజర్వాయర్, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లికాల్వ, బస్వాపురం రిజర్వాయర్, మూసీప్రక్షాళన పూర్తి చేయడం కోసం రెండు మాసాల కింద జిల్లాకేంద్రంలోని న్యూ డైమెన్షన్ స్కూల్‌లో జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, సంబంధిత ఉన్నతాధికారులచే హడావిడిగా సమీక్షలు నిర్వహించారన్నారు.ఈ సమీక్షాసమావేశాలకు రాజకీయ పార్టీల వారిని ఆహ్వానించి అభిప్రాయాలు తీసుకోలేదన్నారు.ఇప్పటికీ అట్టి సమీక్షలో ఇచ్చిన హామీలు ఎక్కడ కూడా అగుపడడం లేదన్నారు.హామీలు అమలు కావడం లేదనారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఏశాల అశోక్, భువనగిరి మండల కార్యదర్శి మరిపెళ్లి రాములు, మండల కార్యవర్గ సభ్యులు బబ్బురి అంజమ్మ, కౌన్సిల్ సభ్యులు షర్ఫుద్దీన్, ఎదునూరు శంకర్, యేశపోయిన రవీందర్, నాగపురి యాదగిరి, అబ్బులు, కాశపాక దయాకర్, సారకృష్ణ పాల్గొన్నారు.



జమిలి ఎన్నికల విధానం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉన్నత స్థాయి కమిటీ దేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశ ఫెడరల్ విధానానికి విగాథం కలుగు తుందని, ఇది రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమైనదని,అందరు వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు కోరారు.ఆదివారం యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరులో సీపీఐ(ఎం) నాయకులు దొడ్డి చిన్న ఉప్పలయ్య అధ్యక్షతన ఆ పార్టీ గ్రామశాఖ మహాసభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశంలోని ఐక్యతకు ఫెడరల్ స్ఫూర్తికి విగాథం కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు.దీనివల్ల ఐదు సంవత్సరాలు పరిపాలించాల్సిన ప్రభుత్వాలు రెండూ లేదా మూడేండ్లు మాత్రమే అవసరమైతే ఒక సంవత్సరం మాత్రమే పదవీకాలంలో ఉంటాయన్నారు.తద్వారా రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.జెమిలి ఎన్నికల విధానం ద్వారా ఆర్టికల్ 83, ఆర్టికల్ 172ను సవరించాల్సిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగంలోని మార్పులకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని తెలిపారు.గతేడాది 10 రాష్ట్రాలకు ఎన్నికలు జరిగినా మళ్లీ 2028 సంవత్సరంలో ఎన్నికలు జరపవలసిన అవసరం వస్తుందని, అప్పుడు ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం అంతకంటే తక్కువ సమయ కాలమే అధికారంలో ఉంటాయన్నారు.ఈ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు బాబ్బూరి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-బొమ్మలరామారం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం ఆలేరులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్యరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, పలువురు యకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా మల్లగారి శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వాడాయిగూడెం పరిధిలో గల సురేంద్రపురిలో వాసవి నిత్య అన్నదాన సత్రంలో ఆర్యవైశ్య జిల్లా మహాసభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షునిగా మల్లగారి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఆదివారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ 2024-2026 సంవత్సరం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా మహాసభ నాయకులు ఆగిరి వెంకటేష్, సరాబు లక్ష్మణ్ హాజరు అయ్యారు 10 గంటల నుండి 11 గంటల వరకు ఎన్నికల ప్రక్రియలో సింగిల్ నామినేషన్ బీబీనగర్ వాస్తవ్యులు మల్ల శ్రీనివాస్ అధ్యక్షునిగా ఒకే ఒక నామినేషన్ వేయడం వలన 2024-2026 సంవత్సరపు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా మల్లగారి శ్రీనివాస్ ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, బిజీగా సంతోష్‌కుమార్, అయితే రాములు, నోముల నవీన్, మహాసభ నాయకులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన చిక్కుడు నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుని కుటుంబాన్ని ఆదివారం ప్రజా సేవా సమితి సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి సేవాసమితి తరపున 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బైకని బీరప్ప, పోతరాజు శేఖర్, మాటూరి బాలారాజుగౌడ్, దొడ్డి సత్యం, గణపురం శ్రీకాంత, తిరుమణి బాలయ్యగౌడ్, చిదారపునర్సయ్యగౌడ్, దొడ్డి వెంకటయ్య, గుమ్ముల నాగేందర్, మీస సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడిగా దేసెట్టి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడిగా దేసెట్టి లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు తుమ్మల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి వనం రవీందర్, సహాయ కార్యదర్శి మచన్నగారి చంద్రారెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీన జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి కాటం అయిలేష్‌కుమార్, ఉప్పల పెంటారెడ్డి, నిమ్మ రాంరెడ్డి, ప్రముఖ్ సాధినేని రవీందర్,సహ ప్రముఖ వంగేటి అంజిరెడ్డి, కాశమైన ఆనంద్ పాల్గొన్నారు.

మొక్కుబడిగా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

- నాణ్యతాప్రమాణాలు పాటించని హోటల్ యాజమాన్యాలు
- కాలపరిమితి అయిపోయిన తినుబండారాలు
- జిల్లాకు పెరుగుతున్న ప్రజల తాకిడి
- ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న వైనం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న హోటళ్ళ, బేకరీలు ,స్వీట్ దుకాణాలు నాసిరకమైన, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్నాయి. జిల్లాలో ఒకవైపు యాదాద్రి మరోవైపు స్వర్ణ గిరి ఇంకోవైపు భువనగిరి ఖిల్లా కొలువై ఉండడంతో ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా రూపుదిద్దుకోవడంతో జిల్లా కేంద్రానికి ప్రజల తాకిడి ఎక్కువైంది. నాణ్యత కొరవడిన హోటళ్ళ, బేకరీ ,స్వీట్ దుకాణాలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయి.వ్యాపార వర్గాలు సొమ్ము చేసుకోవడానికి లాభార్జితంగా హోటల్స్ ను, బేకరీలను, స్వీట్ దుకాణాలు, పానీపూరి సెంటర్లను నెలకొల్పుతున్నారు. ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను చూడకుండా కాలం చెల్లిన పదార్థాలతో, నాణ్యత లేకుండా తిను పదార్థాలను తయారు చేస్తున్నారు. తిను పదార్థాలను బేకరీలలో, స్వీట్ దుకాణాల్లో రోజుల తరబడి నిల్వ చేస్తూ కాలం చెల్లిన తర్వాత వాటిని తీసివేయకుండా అమ్ముతున్నారు.ప్రజలు వ్యాధుల బారిన పడేటట్లు వ్యాపార వర్గాలు చేస్తున్నాయి.

పేరుకే పెద్ద హోటళ్ళు, పురుగులతో బిర్యాని

జిల్లా కేంద్రంశివారులో పేరు గావింపబడ్డ హోటల్‌లో గత జులై నెలలో జనగాం జిల్లాకు చెందిన బానోత్ ధర్మభిక్షంనాయక్, రామకృష్ణారెడ్డి, నరేష్ యాదాద్రి దైవదర్శనానికి వచ్చి తిరుగు ప్రయాణంలో భువనగిరిలో వేరే కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తున్న క్రమంలో మధ్యాహ్న భోజన సమయం అయినందున భోజనం చేయడానికి హోటల్‌కి వెళ్లారు. మూడు బిర్యానీలు ఆర్డర్ చేయగా ఒక బిర్యానీలో (జెర్రీ)పురుగు వచ్చిన సంఘటన జరిగింది. పేరుకే పెద్ద హోటళ్ల కనీస నాణ్యత, రక్షణ ప్రమాణాలు పాటించడం లేదు.ఈ సంఘటనను ఫుడ్‌సేఫ్టీ అధికారులకు చరవాణిని ద్వారా తెలిపిన ఏం చర్యలు చేపట్టారన్న విషయం ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది.

మొక్కుబడిగా ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

జిల్లాలో ప్రజల రద్దీతో నాణ్యత కొరవడిన హోటళ్ళ,బేకరీ,స్వీట్ దుకాణాలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయి. నాణ్యతా ప్రమాణాలు నాసిరకంగా ఉన్న తిను పదార్థాలు విక్రయిస్తున్న తనిఖీలు చేయకుండా మొక్కుబడిగా జిల్లాలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఏదో ఒక హోటల్‌లో నామ మాత్రంగా తనిఖీ నిర్వహించి పత్రికా ప్రకటనల వరకే పరిమితం అవుతున్నారు. అధికారులు ఎన్ని హొటల్స్, బేకరీలు, స్వీట్ దుకాణాల పైన తనిఖీలు ఎన్ని నిర్వహించారు, వాటి పైన చర్యలు ఏమి తీసుకున్నారన్నది ప్రశ్నార్థకంగా ఉన్నది. అన్నింటి పైన ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేపట్టాలని జిల్లా ప్రజలంతా కోరుతున్నారు.

ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న బేకరీ, హోటళ్ళ, స్వీట్ దుకాణాలు, పానీపూరి సెంటర్లు

బేకరీ,హోటళ్ళ,స్వీట్ దుకాణాలు పానీపూరి దుకాణాలు ప్రజల జీవితాలతో ఆటలాడుతూ వ్యాధుల బారిన పడేటట్లు చూస్తున్నాయి. బేకరీ స్వీట్ దుకాణాలలో తయారుచేసిన తినుబండారాలు కొన్ని అమ్ముడు పోకపోవడంతో ఎక్కువ రోజులు నిల్వ ఉంచి అమ్ముతున్నారు. వినియోగదారుల పట్ల వ్యాపార వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వ్యాధుల బారిన పడేటట్లు చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం



పర్యవేక్షణ లోపించడంతో సంఘటనలు జరుగుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజల ఆరోగ్య దృష్ట్యా తనిఖీలు నిర్వహించాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటళ్లు

బానోతు ధర్మభిక్షం-జనగామ జిల్లా



పేరుకే పెద్ద హోటళ్ల తప్ప నాణ్యత లేకుండా నడుస్తున్నాయి.మాకు బిర్యానీలో జెర్రీ వచ్చిన సంఘటన పేరు గావింపబడ్డ హోటల్లో ఎదురైంది. సంఘటనను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు చరవాణి ద్వారా తెలిపాం. ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు ఏం తీసుకున్నారన్న ప్రశ్న మిగిలింది.



కాలం చెల్లిన తినుబండారాలను విక్రయిస్తున్న స్వీట్, బేకరీ దుకాణాల యాజమాన్యం

చింతల శివ

జిల్లావ్యాప్తంగా గతంతో పోల్చితే ప్రస్తుతం చాలా స్వీట్ దుకాణాలు బేకరీ దుకాణాలు వెలిశాయి.కాలం చెల్లిన తినుబండారాలను నిల్వ చేస్తూ వినియోగదారులకు విక్రయిస్తున్నారు.వ్యాపార వర్గాలు లాభార్జితంగా నడుస్తున్నాయి.ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నాను.

ఎన్నికల వాగ్దానాన్ని విస్మరిస్తే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-మోత్కూరు



ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దనాన్ని విస్మరిస్తే ప్రజా వ్యతిరేకత పోరాటం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. ఆదివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని కొండగడపలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ చింతల కృష్ణారెడ్డి, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లు యాదగిరి మాట్లాడుతూ. ఎన్నికల సందర్భంగా సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు జాప్యం జరిగిందన్నారు.అనంతరం శాఖ కార్యదర్శిగా మాంద్ర చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల యాదిరెడ్డి, నంద్యాల ఉపేందర్‌రెడ్డి, గిరగాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అసెంబ్లీ ఎన్నికలలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లకిడికాపూల్ అశోక్ హోటల్‌లో ఆదివారం అఖిలపక్ష, బీసీ కుల సంఘాల రాష్ట్ర సదస్సు, జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా సమావేశానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై మాట్లాడారు. విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుకు ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రోడ్లు భవనాల, సినిమాటోగ్రాఫర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి హాజరయ్యారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అధ్యక్షతన ఏఎస్ఆర్ గార్డెన్లో సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మధారు గౌడ్, 13 మంది డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు ఆలేరు పట్టణంలో కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులు, రైతులతోసమన్వయంతో ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. రైతులను రాజును చేయడమే సర్కార్ లక్ష్యమన్నారు. ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం చేయడానికి గంధ మల్ల రిజర్వాయర్ నిర్మిస్తామని తెలిపారు. నూతన పాలక వర్గానికి అభినందనలు తెలిపారు. విజయవంతంగా సేవలు అందించి రైతుల సంక్షేమానికి కృషి చెయాలి అని సూచించారు.ప్రభుత్వ విప్ బీర్లయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఏసిపి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ,రంగారెడ్డి జిల్లాల మదర్‌డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు , యాదగిరిగుట్ట నాయకులు, ముఖ్య నాయకులు మార్కెటింగ్, అగ్రికల్చర్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా రాజ్యంలోనే దేశ ప్రజలందరికి సమానత్వం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్



దేశ ప్రజలందరికీ విద్యా, వైద్యం పొందాలన్నా ఉపాధి దొరకాలన్న, ఉన్నోడు ,లేనోడు అన్న బేధాలు పోయి సమానత్వం రావాలంటే ఎర్రజెండా రాజ్యంలోని సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన పట్టణ ఏడవ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎర్రజెండా పోరాటాల ద్వారానే దేశంలోని కార్మికుల హక్కులు చట్టాలు సాధించబడ్డాయని, వ్యవసాయ కూలీల పోరాటాలతోనే కూలీలకు కూలి రేట్లు సాధించబడ్డాయని, తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే దున్నేవానికి భూమి నినాదం పుట్టి వేలాది ఎకరాల భూములు పంచ పడ్డాయన్నారు.నాడు స్వాతంత్రం కోసం కూడా ప్రజలను కదిలించి బ్రిటిష్ వారిని తరిమికొట్టే చైతన్యం రగిలించింది ఎర్రజెండా అని గుర్తు చేశారు, నాటి నుండి నేటి వరకు పాలనకు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా పోరాట నిర్వహించే దాంట్లో ఎర్రజెండా సీపీఐ(ఎం) ముందుందన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి అనుచరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జమిలి ఎన్నికలపై, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు సీపీఐ(ఎం) నాయకత్వన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 15న మండలకేంద్రంలో మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు భారతదేశ కమ్యూనిస్టు మేధావి ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, టం టం వెంకటేష్, రామచంద్ర, శ్రీనివాస్‌లకు సంతాపం ప్రకటిస్తూ నివాళులర్పించారు.ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఓవల్దాస్ సతీష్‌కుమార్, బండారు శ్రీరాములు, దండిబోయిన శ్రీశైలం, చెంచల సురేందర్ ,మంద కిరణ్‌కుమార్,పాశం బాలయ్య శ్రావణ్‌కుమార్, కొండల్ పాల్గొన్నారు.

మల్లపురాజుపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయున్ని విధుల నుండి తొలగించాలి

- ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని మల్లపురాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులు నిర్వహించకుండా అక్రమంగా వేరే వ్యక్తిని నియమించి పాఠశాలను నడుపుతూ వేతనాలను పొందుతున్న ఉపాధ్యాయులను ఉద్యోగ బాధ్యతల నుంచి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణం అవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఒక్క విద్యార్థి ఉన్న ప్రభుత్వ పాఠశాలను కూడా నడిపించాలన్న తపనతో ప్రభుత్వం ముందుకెళ్తుంటే అందుకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరమన్నారు. మల్లపురాజుపల్లి పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు పాఠశాలకు రాకుండా బినామీలతో పాఠశాలను నడిపిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్నా విద్యాశాఖ అధికారులు గుర్తించకపోవడం విద్యాశాఖ అధికారుల పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. మల్లపురాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విధులకు రాకున్నా జీతాలు చేస్తున్న కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ను కూడా సస్పెండ్‌చేయాలని కోరారు.నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయులు అక్రమ డిప్యూటేషన్ల జోరుకు అడ్డుకట్ట వేసే నాథుడు కరువయ్యాడని, పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉండి విద్యార్థుల తల్లిదండ్రుల కట్టిన పన్నులతో జీతాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు దూర ప్రాంతాలకు వచ్చి ఉద్యోగం చేయడం ఇష్టం లేక వందల మంది విద్యార్థులు ఉన్న కావాలని డిప్యూటేషన్లు ఇస్తున్న నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ, కలెక్టర్ వెంటనే స్పందించి ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లపై సమీక్షా సమావేశం నిర్వహించి అక్రమ డిప్యూటీషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రమేష్, సాయి సన్నీ, నవదీప్, విఘ్నేష్, వర్షిత్ చందు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌను



గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వంద రోజులలో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, కోరుతూఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్,పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని ఏఎస్ఆర్ గార్డెన్ వద్ద ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం, కమిటీ నాయకులు ఆర్.జనార్ధన్,చెక్క వెంకటేష్ మాట్లాడారు.2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వంద రోజులలో ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిఇస్తామని,ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చి ,ఆలేరు ప్రాంత ప్రజల చిరకాల కోరిక తీర్చాలని, రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. పార్లమెంట్ సభ్యులుగా ఉన్నపుడు జీడికల్ రోడ్‌లో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసినట్టుగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడంలో చొరవ చూపాలని కోరారు. ఆలేరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే, రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడి తీరాలని పేర్కొన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు తెలియజేశారు. వినతిపత్రా అందజేసిన వారిలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు బాంబే రవి, ఇక్కిరి సహదేవ్, ఇక్కిరికుమార్, మొరిగారి చంద్రశేఖర్,పంగ రవి, బేతి నర్సింహులు, చోళ్లేటి ప్రకాష్,అంజి బాబు, కామిటికారి అశోక్, ఐత వెంకటేష్, మాలోత్ మోతీలాల్, సముద్రాల సత్యం, అంబటి జగన్, పద్మ సుదర్శన్, గొట్టిపాముల శ్రీనివాస్ రాజు, మణికంఠ వెంకటేష్ పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్‌కు రాజీనామా

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుర్రి వెంకటయ్యగౌడ్ కా ంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఆది వారం ఆయన వి లేకర్లతో మా ట్లాడుతూ 35 ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉం డుకుంటూ పార్టీకి ఎంతో సేవ చేశానని, కానీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను కాపాడ లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా.. లేకపోయినా జెండాను భుజాల మీద వేసుకొని కురుమేడు గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో కూడా కరుడుగట్టిన కాంగ్రెస్ నేతలు లాగా జీవిస్తూ బతికామన్నారు. ప్రస్తుతం మాత్రం మొదటి నుంచి ఉన్న వ్యక్తులను కాకుండా, పార్టీ మారిన వ్యక్తులకు వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.ఇది ఇలానే కొనసాగితే కురుమేడు గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లోని కార్యకర్తలు మూకుమ్మడి రాజీనామా చేయుటకు సిద్ధపడుతున్నారని తెలిపారు.

శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి బోనాలు

- సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్యగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గౌడ సంఘం భవనంలో ఆదివారం గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్ అ ధ్యక్షతన గౌడ సంఘం సమావేశం ని ర్వహించారు. ఈ సమావేశంలో అంజయ్యగౌడ్ మాట్లాడుతూ నవంబర్ 14,15,16వ తేదీల్లో శ్రీశ్రీశ్రీ సూరమాంబ కంఠమహేశ్వరస్వామి కల్యాణోత్సవం, బోనాల కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, సహాయకార్యదర్శులు మునుకుంట్ల సత్యనారాయణ, తొర్పునూరి బాబు, మాజీ వైస్ ఎంపీపీ బొంగుజంగయ్య, కోశాధికారి ఉప్మాగుల రమేశ్, ప్రచార కార్యదర్శి తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పెద్దగౌడ్, తొర్పునూరి చంద్రయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, బొడిగె బాలకృష్ణ, తొర్పునూరి శ్రీను, వర్కాల రవి, తొర్పునూరి పెద్దమల్లేశ్, మారుపాకుల సైదులు, కాసుల వెంకటేశ్, పాలకుర్ల స్వామి, ఉప్మాగుల శ్రీశైలం, రాజపేట అశోక్, వరగంటి మహేందర్ పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ గురు కుల జేఏసీ పిలుపుమేరకు ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి కలిసి వినతిపత్రం సమర్పించారు.గురుకుల పాఠశాలలో "పనివేళల మార్పు- విద్యార్థులపై ప్రభావం" విషయంపై చర్చించారు.పాత టైమింగ్స్ ఉదయం 9 నుంచి సాయంత్రం 4.30 వరకు మార్చాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్క శ్రీనివాస్‌చారి, రాష్ట్ర మైనార్టీ పాఠశాల అధ్యక్షులు రాంబాబు, గురుకుల పాఠశాల జిల్లా అధ్యక్షులు రవి కిరణ్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, ఆడావత్ చిన్నవెంకన్న, అంజయ్య మధుసూదన్, గురుకుల మైనార్టీ పాఠశాల మహిళా ఉపాధ్యాయులు స్వప్న, స్వాతి శృతి, శ్రీదేవి, సైదులు, అమరయ్య పాల్గొన్నారు.

మల్లపురాజుపల్లి ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని మల్లపురాజుపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేసినట్లు పసునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.మల్లికార్జునరావు తెలిపారు.మల్లపురాజుపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసులు కొంతకాలంగా విధులకు హాజరు కాకుండా బినామీగా ఒక వ్యక్తిని నియమించి పాఠశాలను నడిపిస్తున్నాడని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా అధికారుల ఆదేశాలతో శనివారం పసునూరు కాంప్లెక్స్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే మల్లికార్జునరావు పాఠశాలకు వెళ్లి విచారించగా ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులు విధులకు హాజరు కాకపోవడం మరొకరు ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లడం పాఠశాలకు సంబంధం లేని వ్యక్తి పాఠశాలను నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి సమాచారం జిల్లా అధికారులకు తెలియ జేయడంతో జిల్లా అధికారి ప్రధానోపాధ్యాయున్ని సస్పెండ్ చేశారన్నారు.

పీడీఎస్‌యూ 50 వసంతాల లోగో ఆవిష్కరణ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పీడీఎస్‌యూ 50 వసంతాల లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి సంఘం నాయకులు డాక్టర్ కొప్పుల రంగారెడ్డి మాట్లాడుతూ.. 1974 సంవత్సరంలో పీడీఎస్‌యూ ఏర్పడిందని, గత 50 సంవత్సరాల కాలంలో విద్యారంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకి పీడీఎస్‌యూ ఎంతో కృషి చేసిందన్నారు. 50 ఏండ్ల జార్జ్‌రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కొలా శంకర్, చేరాలు, మారోజు వీరన్న, రంగవల్లి, యానల విరరెడ్డి లాంటి ఎందరో విద్యార్థి రత్నాలు తమ ప్రాణాలను బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించరని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 1న హైదరబాద్‌లో ఠాగూర్ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీ 24న జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాభోత్సవ సభను పూర్వ ప్రస్తుత కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పూర్వ నాయకులు లింగంపల్లి భద్రయ్య, మందారి డేవిడ్ కుమార్, బద్దం అశోక్ రెడ్డి, ముప్పాని కృష్ణారెడ్డి, రవికుమార్,పుప్పాల వీరన్న ,జనార్ధన్ రెడ్డి, సుభాన్,రాచూరి ప్రతాప్, వెంకట యాదవ్, గుండు వెంకన్న,గంట నాగయ్య, కునుకుట్ల సైదులు,బొడ్డు శంకర్,పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, సామ నర్సిరెడ్డి, పెద్దింటి అశోక్ రెడ్డి, బండి రవి,వీరబోయిన లింగయ్య,గంట కార్తీక్, ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

మురుగునీరు రోడ్డు మీదకి రాకుండా మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి

పోచంపల్లి మండలపరిధిలోని బీమనపల్లి నుండి కనుముకుల గ్రామానికి వెళ్లే దారి భీమనపల్లి గ్రామశివారులో గ్రామానికి చెందిన మొత్తం మురుగునీరుని రోడ్డుమీదికి వదలడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గసభ్యులు సభ్యులు కోట రామచంద్రారెడ్డి అన్నారు.ఆదివారం ఇరు గ్రామాల వారితో రోడ్డుమీదికి వచ్చిన మురుగునీరును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుముకులకు వెళ్లే దారిలో బీమనపల్లి గ్రామానికి చెందిన మొత్తం మురుగు నీరు మొత్తం రోడ్డు మీదికి వదలడం వల్ల దుర్వాసన రావడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆ నీరు రోడ్డు మీద చేయడం వల్ల రోడ్డు మొత్తం గుంతలమయమై పాకూరు రావడంతో వాహనాలు మీద వెళ్లే ప్రయాణికులు జారి కింద పడడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించిన తర్వాత తాత్కాలిక మరమతులు చేపట్టారని, శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇప్పుడు తిరిగి అదే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మీదికి మురుగునీరు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు కలుకూరు భిక్షపతి, గ్రామస్తులు తిరలమలేష్‌గౌడ్, శ్రీధర్‌యాదవ్, అశోక్, వెంకటేష్, , వెంకటేష్, బలరాజు, ప్రభాకర్,శ్రీను, అభినంద్, ఐలయ్య పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతోనే.. రోడ్డు గుంతలమయం

- కాంగ్రెస్ మండల నాయకులు పాల్వాయి నాగరాజు

నవతెలంగాణ-నూతనకల్

పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రం తెలంగాణలో సమగ్ర అభివృద్ధిని ప్రజలు ఊహించుకుంటే కుటుంబ పాలనతో రాష్ట్రం అభివృద్ధి కొంటుపడిందని గత పాలకుల నిర్లక్ష్యంతోనే పది సంవత్సరాలుగా రోడ్డు గుంతల సమయమయిందని కాంగ్రెస్ మండల నాయకులు పాల్వాయి నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. తుంగతుర్తి సమగ్ర అభివృద్ధి ప్రదాత తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభం నుండి ఉవ్వెత్తున ఉద్యమంలో పాల్గొన్న స్థానికుడు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ ప్రత్యేక కృషితో 32 కోట్ల రూపాయలతో త్వరలో సూర్యాపేట జనగామ ప్రధాన రహదారి తిమ్మాపురం అడ్డ రోడ్డు నుండి- కోమటికుంట ,కొమ్మాల, కోడూరు సంగెం, వెంకేపల్లి, చిల్పకుంట్ల, నూతనకల్ మండల కేంద్రం వరకు రోడ్డు పునర్నిర్మాణ పనులు జిల్లా మంత్రులతో కలిసి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా బ్రిడ్జిలు, కొమ్మాల, కోడూరు, సంగెం, వెంకేపల్లి గ్రామాల శివారుల లోఅవసరం ఉన్న చోట బ్రిడ్జి నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చందనవసరం లేదని ప్రజల అభివృద్ధి కోరే ప్రజా పాలన నిర్వహించే కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి చెందుతుందని వారన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



పోచంపల్లి మండలం బీమనపల్లి గ్రామంలో మహ నీయులు డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహంపై దాడి సభ్య సమాజం తలదించుకునే ఘటన అన్నారు. ప్రపంచ మేధావిగా సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడి భారత రాజ్యాంగాన్ని అందించారన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బర్రె సుదర్శన్,ఇటుకల దేవేందర్‌మాదిగ, ఈరపాక నర్సింహ, దర్గాయి హరిప్రసాద్, సిరిపంగిశివలింగం, అన్నంపట్ల కృష్ణ, సుభాష్, గ్యాస్‌చిన్న, డాకూరి ప్రకాష్, కోళ్లకృష్ణ, బద్దులసత్యనారాయణ,అందేసాయి, మధు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత మా బాధ్యత

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పట్టణకేంద్రంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి డ్రయినేజీలు చెత్తతో కూరుకుపోగా మట్టి, ఇసుకచెత్తాచెదారంతో రోడ్లమీద పేరుకుపోవడంతో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మున్సిపల్ కార్మికులతో కలిసి స్వయంగా జగదేవపూర్ చౌరస్తాలో పెద్దఎత్తున కొట్టుకొచ్చిన మట్టిరాళ్లను, ఇసుకను, డ్రయినేజీని క్లీన్ చేసి మట్టిని తొలగించారు.పట్టణ పరిశుభ్రతే మా బాధ్యత అన్నారు. పట్టణ సమస్యలపై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా కటికల రామచంద్రం

నవతెలంగాణ-రాజపేట

సీపీఐ(ఎం) రాజపేట మండల కార్యదర్శిగా సింగారం గ్రామానికి చెందిన కటికల రామచంద్రాన్ని ఆ పార్టీ మండల మహాసభలో ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు వివరాలు చెప్పారు. మండల కమిటీ సభ్యులుగా కత్తుల నర్సిరెడ్డి, పబ్బోజు రాధమ్మ, మల్లేశం, పుష్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

మార్కెట్ కమిటీలో నలుగురు గౌడ కులస్తులకు చోటు

నవతెలంగాణ-రాజపేట



ఆలేరు మార్కెట్ కమిటీలో నలుగురు గౌడ కులానికి చెందిన వారిని ఎంపిక చేయడం పట్ల రాజపేట మండలం గౌడ కులానికి చెందిన పలువురు సంఘ నాయకులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఆదివారం ఆలేరులో మంత్రుల సమక్షంలో ప్రమాణస్వీకారం సందర్భంగా గౌడ కులానికి చెందిన డైరెక్టర్లు వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, పాండుగౌడ్, ఇల్లందుల మల్లేష్‌గౌడ్‌లను నియమించారని వివరించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు గౌడ సంఘం నుంచి ధన్యవాదాలు తెలిపినవారిలో బుడిగె పెంటయ్య గౌడ్, నమిల మహేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మండల సభ్యత్వ ప్రముఖ్ దాచేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

నవతెలంగాణ-రాజాపేట



భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా రాజాపేట 100వ, బూతులో ఆది వారం సభత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ మండల సభ్యత్వ ప్రముఖ్ దాచ ేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్, సీనియర్ నాయకుడు చింతల కృష్ణ, కుడికాల నరేందర్, ఠాకూర్ శారదబాయి, పిప్పే చంద్రశేఖర్, చెన్న సాయి, గిరక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసాను అమలు చేయాలి



నవతెలంగాణ-నకిరేకల్

రైతులకు రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఒగోడు గ్రామంలో ఆ పార్టీ శాఖ మహాసభ సమావేశం చిట్టి పాక విజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ప్రభుత్వం సొంత ఇల్లు, స్థలమున్నవారికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, శాఖ కార్యదర్శి అక్కనపల్లి సైదులు, శాఖ సభ్యులు పల్లె బోయిన రాములమ్మ, అక్కెనపల్లి ఉపేందర్, లక్ష్మి, భూసాని తిరుపతయ్య, రామ నరసయ్య, ఈరమ్మ పాల్గొన్నారు.

జంగయ్య మృతి బాధాకరం



నవతెలంగాణ-చింతపల్లి

అకాలం వర్షం కారణంగా పిడుగుపాటుకు మృతి చెందిన యాచారం జంగయ్య మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం జంగయ్య మృతి పట్ల ప్రగాఢమైన సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంగిరేకులనాగభూషణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, ఎరుకలి వెంకటయ్యగౌడ్, మాజీ వైస్ఎంపీపీయాచారం యాదయ్య గౌడ్,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

పచ్చకామెర్లు వచ్చిన వాళ్లకు లోకమంతా పచ్చగానే కన్పిస్తుంది

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పచ్చకామెర్లు వచ్చినోళ్లకు లోకమంతా పచ్చగానే కనబడుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం ఏఎస్ఆర్ గార్డెన్ వద్ద, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. అందులో కేసీఆర్ కుటుంబం దాదాపు రూ.2 లక్షల కోట్ల వరకు దోచుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతుందని, మూడు నెలలు ఎలక్షన్ కోడ్ ఉందని, 6 నెలలలో అమృత్ స్కీమ్ కింద రూ.8,884 కోట్లు వచ్చాయని ఆరోపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందలేదని చెప్పారు. నేడు ఒకటే తేదీ రాగానే ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్నామన్నారు. రైతులకు రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ కరువైందన్నారు. అసలు ప్రతిపక్ష నేత ఎవరో తెలియట్లేదన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయన్నారు.రీజినల్ రింగ్ రోడ్డు తీసుకు వస్తున్న ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు.నియోజకవర్గానికి నీళ్లివ్వడంలో మొండిచేయి చూపారన్నారు.నియోజకవర్గంలో సాగునీరు అందించేందుకు, గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి 2.10 కోట్లు సాంక్షన్ చేయించామన్నారు. మల్లన్న సాగర్‌లో 50 టీఎంసీలు నింపి పెట్టుకున్నారని, కింద ఉన్న ఆలేరుకు నీళ్ల ఇవ్వలేదన్నారు. ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌కు చేరుకున్న బైకుల రైడ్ నిర్వహణా ర్యాలీ

- బుద్ధవనాన్ని సందర్శించిన 250 బైకు రైడర్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



తెలంగాణ టూరిజం హైదరాబాద్ బైక్ రైడర్ల అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన బుద్ధవనం బైకుల నిర్వహణ ర్యాలీ ఆదివారం నాగార్జునసాగర్ బుద్ధవనానికి చేరుకుంది. హైదరాబాద్‌లో ఈ బైకుల నిర్వహణర్యాలీని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం టీజీటీడీసీ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రులతో సహా సుమారు పది కిలోమీటర్లు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించి బైక్ రైడర్లలో ఉత్సాహం నింపారు .విఖ్యాంత్ కత్రి ఆధ్వర్యంలో సాగర్ లోని బుద్ధవనం చేరుకున్న బైక్‌రైడర్లకు టీజీటీడీసీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అంజిరెడ్డి.ట్రాన్స్‌పోర్టు ,వాటర్ ఫ్లూయిట్ జనరల్ మేనేజర్ ఇబ్రహీం, బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జి శ్యాంసుందర్‌రావు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఒగ్గుకథ కళాకారులతో సంప్రదాయ డప్పు వాయిద్యాలతో స్వాగతం పలకడం ఆకర్షణంగా నిలిచింది. అనంతరం ఈ బృందం బుద్ధ వనంలోని మహాస్తూపం చుట్టూ ఉన్న సర్కిళ్లను బైకులపై మూడుసార్లు పరిక్రమలు నిర్వహించిన అనంతరం బుద్ధునిపాదాలు, బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్థూపవనాలను సందర్శించి మహాస్తూపం చుట్టూ పరిక్రమలు చేశారు. మహాస్తుపం అంతర్భాగంలోని ధ్యాన మందిరం వీక్షించి అబ్బురపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహణ బైక్ ర్యాలీలో పాల్గొన్న వారికి తెలంగాణ టూరిజం అధికారులు ప్రశంసాపత్రాలు అందజేశారు.. ఆపైన విజయ విహార్ చేరుకున్న ఈ బైక్ రైడర్ల బృందానికి విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, లాంచ్ యూనిట్ మేనేజర్ హరిబాబు నాయక్ ఆధ్వర్యంలో మరోసారి ఒగ్గు కథ కళాకారుల నృత్యాలతో, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు . ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్న వారికి నెలరోజుల పాటు తెలంగాణ టూరిజం హోటల్ లో ఎక్కడ రూములు బుక్ చేసుకున్న 30శాతం డిస్కౌంట్ వచ్చేలా పాల్గొన్న వారందరికీ కూపన్లు అందజేశారు.తర్వాత తెలంగాణ టూరిజం లాంచిలో సాగర్ జలాశయంలో విహరించారు. 250 మంది బైక్ రైడర్లు ఆదివారం సాగర్ సందర్శించడంతో సాగర్లోని పర్యాటక ప్రదేశాలైన బుద్ధవనం,విజయ విహార్, లాంచ్ స్టేషన్‌లలో సందడి నెలకొంది.

సాగర్‌లో పర్యాటకుల సందడి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆదివారం నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో నాగార్జునసాగర్‌కు అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చారు. ఈ సందర్భంగా సాగర్‌లోని పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, విజయ విహార్,లాంచ్ స్టేషన్, నాగార్జునసాగర్ డ్యాం దిగువ బాగాన అధిక సంఖ్యలో పర్యాటకులు సందడి చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన బౌద్ధ మతస్తులు బౌద్ధ గురువుల ఆధ్వర్యంలో సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ, బుద్ధవనం సందర్శించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని ఆ పార్టీ ఒకటవ, ఐదవ శాఖ మహాసభలు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు మురికి కాలువలలో పేరుకుపోయిన పూడికను తీయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. చిన్న పాటి వర్షాలకే రోడ్లు, వీధులు బురదమయంగా మారి గుంతలు ఏర్పడుతున్నాయన్నారు. ఆ గుంతలలో నీటి నిలువ వల్ల ఈగలు, దోమలు పెరిగి ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఒకటవ శాఖ కార్యదర్శిగా సాకుంట్ల నరసింహ, 5వ శాఖ కార్యదర్శిగా ఒంటెపాక కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు బహు రోజు ఇందిరా, గింజల లక్ష్మి, ఒంటెపాక నాగార్జున, పి పరమేష్, వంటపాక జమదగ్ని, ఏ ప్రవీణ్, ఎం అశోక్, బి వెంకటమ్మ, జానయ్య పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాన-చిట్యాల



విద్యార్థులను దేశానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంత ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి వ్యక్తి అయినా ఉపాధ్యాయుడు నేర్పించిన విద్యతోనే అది సాధించగలుగుతాడని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ప్రైవేటు పాఠశాలల్లో అతి తక్కువ ఫీజుతో విద్యను నేర్పిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలపడానికి ప్రైవేట్ పాఠశాలలు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలల పేరుతో లక్షల రూపాయల్లో ఫీజులను వసూలు చేస్తూ వ్యాపార పరంగా మారిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేట్ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు తమ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలపడానికి కృషి చేయాలని వెంకట్ రెడ్డి అన్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు మక్కాముల రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటుగా ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ దినోత్సవం రోజు గుర్తింపునివ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదే రవీందర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎండి జమీరుద్దీన్, వలిగొండ శంకర్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ముఖ్య అతిథులు మెమెంటోలు శాలువాలతో సత్కరించారు.

కుల సంఘాల భవనాలు నిరుపేదలకు ఆసరాగా ఉండాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్‌లో గౌడ సంఘం భవనం నిర్మాణం ఆగిపోవడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రూ.10 లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో భవన పునర్నిర్మాణం పనులకు భూమి పూజ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరూ కలిసి కట్టుగా ఐకమత్యంతో ఉండాలని కోరారు. భవన నిర్మాణానికి మా వంతు పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు.కుల సంఘాల భవనాలను కేవలం మీటింగ్‌ల కోసమే అనట్టుగా కాకుండా సంఘంలోని పేద కుటుంబాలకు ఆసరాగా వారి వివాహాలకు, శుభకార్యాలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గుండెకు గండి పడితేనే కవిత్వం పుడుతుంది



- కవి, రచయిత బైసదేవదాసు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గుండెకు గండి పడితేనే కవిత్వం పుడుతుందని కవి రచయిత, బైసా దేవదాసు అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గుర్రం జాషువా,బోయ్ భీమన్న, ఇద్దాసు, చిలకమర్తి జయంతి సందర్భంగా పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం కవిత్వం ఉపయోగ పడాలన్నారు. అణగారిన వర్గాల కోసం తమ కవిత్వాన్ని ఉపయోగించాలన్నారు. సమరసత వేదిక బాధ్యులు అప్పల ప్రసాద్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం ఎంతోమంది మహానుభావులు పనిచేశారని గుర్తు చేశారు. ప్రముఖ సాహితీవేత్తలు మౌనశ్రీ మల్లిక్, అభినయ శ్రీనివాస్, డాక్టర్ ఎం ధనుంజయ,డాక్టర్ బేరి సునీత రామ్మోహన్ రెడ్డి లకి తెలంగాణ రాష్ట్ర స్థాయి బహుమతులు ప్రదానోత్సవం నిర్వహించారు.సమరసత వేదిక నల్లగొండ కో కన్వీనర్ బండిరాజుల శంకర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవినేని అరవింద నాయుడు,జయశ్రీ, పెసరు లింగారెడ్డి,ఎస్ ఎన్ చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర బీసీ ఆర్థిక సంక్షేమ సంస్థ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ హైదారాబాద్ నుండి పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం సందర్శించి దర్శనం కొరకు వెళుతున్న సంధర్భంగా నకిరేకల్ పట్టణంలోని బైపాస్ వద్ద నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మాధగోని సైదులు, గుండు వెంకన్న, చిలుకూరి శ్రీనివాస్, భూపతి వెంకట్ నారాయణ, చనగాని రవి, కొండ యాదగిరి గౌడ్, మాధగోని వెంకన్న, కొండ శ్రీను, కొండ వెంకన్న, సమ్మెట నగేష్, గోపగోని నాగరాజు, సమ్మెట నవీన్, చౌగోని గిరి, సమ్మెట ఉదయ్, గడ్డం రమేష్, సమ్మెట తరుణ్, భూపతి యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి నుండి మాండ్రకు వెళ్లే రోడ్డు, మాండ్ర నుండి కక్కిరేణికి వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా నిధులు కేటాయించి పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మాండ్ర గ్రామంలో ఆ పార్టీ శాఖ నాలుగో మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా రోడ్లు మాత్రం పూర్తి కావట్లేదని అయా గ్రామాలకు వెళ్లే ప్రజలు రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వనిపాకల నుండి పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువను సర్వే చేసి మాండ్ర చెరువులోకి కలిపి అయా గ్రామాల రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ పనుల ను వెంటనే చేపట్టకపోతే ప్రజలను చైతన్యం చేసి సిపిఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ మహాసభ అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా పంగ బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న బ్రహ్మచారి, కలపెల్లి లింగయ్య పాల్గొన్నారు.

యాచారం జంగయ్య మృతి చాలా బాధాకరం



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం జంగయ్య (42) మృతి చాలా బాధాకరమని పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు గౌడగీత కార్మికుల సంఘం పెద్దలు, నాయకులు ఆయన మృతికి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేశారు.శనివారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా అకాల వర్షం కారణంగా పిడుగుపాటుకు ఉక్కిరి బిక్కిరి అయ్యి అక్కడే పడిపోయాడు. అక్కడే ఉన్న స్థానిక గమనించి మాల్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.అతి కొద్ది కాలంలో పెద్ద గ్రామ పంచాయతీ అయినా వింజమూరు గ్రామానికి కల్లుగీత కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమింపబడ్డారని, మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడని, వారి కుటుంబానికి ఈ సమస్య వచ్చినా తోడుంటామని పలువురు పేర్కొన్నారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, గౌడ గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్యగౌడ్,కుర్మేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, కురుమేడు కల్లుగీత కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు గౌని రవిగౌడ్, అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల మల్లేష్‌గౌడ్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

విషాదంలో వింజమూరు గ్రామం

యువరైతు, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు యాచారం జంగయ్య అకాల మరణంతో పోస్టుమార్టం అనంతరం భౌతికకాయాన్ని ఇంటి వద్దకు తీసుకురాగానే కుటుంబ సభ్యులు బంధువులు, వింజమూరు గ్రామం కన్నీరు పర్యంతమయ్యారు. ప్రభుత్వం తరపున ఆ కుటుంబాన్ని ఆదుకొని కుటుంబానికి సహాయం చేయాలని పలువురుప్రముఖులు కోరారు.నాంపల్లి ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఘననివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ సన్మానించిన సర్పంచ్

నవతెలంగాణ-బొమ్మలరామారం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం ఆలేరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య రెడ్డి,కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు రేషన్ డీలర్ల రాష్ట్ర భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-మునగాల

రేపు పటాన్ చెరువులో జరిగే రేషన్ డీలర్ల రాష్ట్ర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రేషన్ డీలర్లకు 5000 గౌరవ వేతనం మరియు కమిషన్ రెట్టింపు, ఒక క్వింటాకు అనగా 140 నుండి 300 రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆ వేతనం తమ యొక్క సాధక బాధకాలను అర్థం చేసుకొని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారం కొరకు పటాన్చెరులో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలానికి చెందిన ఆలేరు మార్కెట్ కమిటీడైరెక్టర్‌గా నియమితులైన సిలివేరు బాలరాజుగౌడ్, మూడవత్ విటల్‌నాయక్‌లను ఆదివారం ఆలేరులో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు శాలువా,బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.తమపై నమ్మకంతో బాధ్యత అప్పజెప్పిన ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, రాపోలు లక్ష్మారెడ్డి, రేగు సిద్ధులు, బాల మల్లేశం, ప్రశాంత్, బాలయ్య, ఐరేని నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



టీటీడీ దేవస్థానం స్వంతగా గోశాల ఏర్పాటు చేయాలి

- బ్రహ్మశ్రీ డాక్టర్ పాశికంటి ధనుంజయశాస్త్రి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ వారు పెద్ద ఎత్తున గోశాలను ఏర్పాటు చేసి దాని ద్వారా వచ్చిన నెయ్యి ని తిరుమల ప్రసాదంగా వాడాలని, అఖిల భారత పద్మ బ్రాహ్మణ వేద పాఠశాల సంఘము జాతీయ అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ పాశికంటి ధనుంజయ శాస్త్రి డిమాండ్ చేశారు. ఆదివారం అయన విలేకర్లతో మాట్లాడుతూ గోశాల ఏర్పాటు వలన ఎంతో మంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు.నేటి కాలంలో ఒక్క కిలో నెయ్యి మార్కెట్ రేటు ప్రకారంగా రూ.1000నుండి రూ.1500 ధర పలుకుతుందని, అలాంటిది రూ.350లకు కిలో చొప్పున ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.వేరే దేశం కంపెనీల నుండి నెయ్యి తెప్పించి హిందువుల మనోభావాలు తెబ్బతినేలా కల్తీ నెయ్యి వాడటం మంచిది కాదన్నారు.కల్తీ నెయ్యి ప్రసాదం లో వాడి హిందూధర్మం ను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



ఆత్మీయ సమ్మేళనం ఆనందభరితం

36 ఏండ్ల తర్వాత కలిసిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తిప్పర్తి మండలం పర్వారు హైస్కూల్ 1987-88 విద్యాసంవత్సరం 10వతరగతి విద్యార్థులు ఆదివారం నల్లగొండలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం శ్రీదేవి, సైదులు అధ్యక్షతన నిర్వహించారు. నాటి ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మానవ జీవితంలో చదువు అత్యంత కీలకమైందని విద్యార్థి దశ తిరిగి రానిదని అన్నారు. నేడు విద్యావ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నప్పటికీ బతుకు తెరువు కోసం అవసరమైన చదువులు లేవన్నారు. బీటెక్ లు, ఎంటెక్ లు, పీజీలు డిగ్రీలు చేసిన ఉద్యోగాలు దొరకడం లేదన్నారు. తమకు ఇష్టమైన పనులు చేస్తూ ముందుకు పోవాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరినీ ఘనంగా శాలువాలతో సత్కరించి మెమెంట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంజరాల నాగయ్య, నకిరేకంటి సైదులు, శ్రీదేవి, ఎస్. వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకన్న, సోమయ్య, కారే యాదయ్య శ్రీశైలం, రామ్ రెడ్డి, జానమ్మ సుకన్య అరుణ, అండాలు, పద్మ పాల్గొన్నారు.

మూసీ వరదలో చిక్కుకుపోయిన ఇద్దరిని కాపాడిన పోలీసులు

నవతెలంగాణ-కేతెపల్లి



కేతెపల్లి మండలంలోని భీమారం గ్రామం మూసీ నది ప్రవాహంలో చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం నల్లగొండ జిల్లా పోలీసులు రిస్క్యూ చేసి కాపాడారు. పోలీసుల వివరాల ప్రకారం.. హైద్రాబాద్ నుండి వరద ప్రవాహం పెరగడంతో మూసి ప్రాజెక్టు అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగకు విడుదల చేశారు. భీమారం గ్రామానికి చెందిన పశువుల కాపరులు పశువులను కాసేందుకు వాగులోకి వెళ్లినారు. మూసీ నది వరద ఉధృతి పెరగడంతో అక్కడే చిక్కుకున్న ఇద్దరు బాధితులు సరుగు బాలస్వామి, బయ్య గంగయ్యలు సుమారు 20 పశువులను తోలుకొని ఏటిలోకి వెళ్లారు. ఒకసారిగా ప్రవాహం పెరగడంతో ఏటి మధ్యలో చిక్కుకుని పోయారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో నల్గొండ జిల్లా పోలీసులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి రెస్క్యూ చేసి కాపాడినట్టు కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-మునగాల

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆదివారం గణపవరంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మహేశ్వరికి చిన్న తనంలోనే తల్లిదండ్రులు చనిపోయారు. ఆమె తమ్ముడుతో కలిసి నానమ్మ దగ్గర వుంటున్నారు. ఇటీవలి కాలంలో మహేశ్వరికి ఆర్థిక ఇబ్బందులతో వైద్య ఖర్చులకు సరిపడా డబ్బులు లేక సూర్యాపేట ఏరియా హాస్పిటల్ మృతి చెందింది. దీంతో తమ్ముడు నానమ్మ అనాధగా మిగిలిపోయారని తెలిపారు. భవిష్యత్తులో ఆ బాబు చదువులకు అయ్యే ఖర్చుతో పాటు వైద్య ఖర్చులు కూడా బరిస్తానని ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పో లంపల్లి సుధాకర్ గౌడ్,గ్రామ యు వకులు మాజీ వార్డు మెంబర్ పగిళ్ల సైదులు, శతకోటి వీరయ్య, చెవిరాల మణికంఠ, తంగేళ్ల వినోద్, నరేష్, తంగేళ్ల అంజయ్య, పగిళ్ల శ్రీను పాల్గొన్నారు.





రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ పరిధిలో పీర్ల చావిడి దగ్గర నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ రాము. మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఈరోజు కోదాడ పట్టణంలో యునైటెడ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు రక్తదానం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని యువత ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని భవిష్యత్తులో ఇంకెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచించారు అనంతరం యూత్ సభ్యులు కోదాడ సిఐని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడరూరల్

నడిగూడెం, మునగాల మండల కేంద్రాల్లో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సహాయ వంట మనుషులు స్వీపర్ పోస్టులకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మునగాలలో సహాయ వంట మనిషి మరియు స్వీపర్, స్కావెంజర్ పోస్టు, నడిగూడెంలో సహాయ వంట మనిషి పోస్టుకు ఈ నెల 23 నుండి 25 వరకు దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తుదారులు 18 నుండి 45 సంవత్సరాల లోపు కనీసం ఏడవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తులను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేయాలని కోరారు.

స్వీపర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోండి

- మండల విద్యాశాఖ అధికారి బి.రాములునాయక్

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని ఎడవల్లి గ్రామ ఆవాస ప్రాంతమైన గుండ్ల సింగారంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న స్వీపర్/ స్కావెంజర్ పోస్టుకు ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బి రామును నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, ఆసక్తిగల మండల పరిధిలోని స్థానికత కలిగి ,ఏడో తరగతి ఉత్తీర్ణత పొందిన మహిళా అభ్యర్థులు, వయస్సు 18-45 సంవత్సరాలు గల మహిళలు ఈ నెల 25 లోపు దరఖాస్తు చేసుకుని అట్టి దరఖాస్తును కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని మాధవికి అందజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్టోబర్ 24న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అర్ధశతాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-కోదాడటౌన్

అక్టోబర్ 24న జరిగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ప్రస్తుత విద్యార్థుల సభను విజయవంతం చేయాలని సంబంధించిన టిడిఎస్యు లోగోను పీడీఎస్యూ లోగో ఆవిష్కరణ కార్యక్రమమును కోదాడ ఎంఎస్ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. విద్యార్థుల సమస్యలపైనే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థానిక సమస్యలపై విద్యార్థులను ప్రజానీకాన్ని ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ మానవీయ కోణంలో విద్యా విలువలను పెంపొందించడంలో పీడీ ఎస్యూ ఘనమైన చరిత్రను కలిగి ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వర్లు చిన్ని, ముత్తవరపు పాండురంగారావు, రాఘవరెడ్డి,పందిరి నాగిరెడ్డి, అప్పిరెడ్డి, రాంబాబు,రాపర్తి రామ నరసయ్య, డీఎస్ స్వామి, డి వెంకటేశ్వరరావు, వక్కంతుల నరసింహారావు,హరికిషన్, రంజాన్ పాషా , బాబూరావు,బడుగుల సైదులు, ఎస్కే మస్తాను, ఎస్ బిక్షం, భద్రం, సిహెచ్ బిక్షం, చంద్రరావు, ఉదయగిరి, కిరణ, సింహాద్రి పాల్గొన్నారు.



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ పట్టణంలోని 34 వార్డులో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పెపల్లి నాగరాజు ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సభ్యత ప్రముఖ్ కంచుకోముల వేణు, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శివ, సీనియర్ నాయకులు మండల బొట్టు సోమయ్య, ఉబ్బపల్లి నాగర్జున, దైద సోములు, మండల మహేష్, కృష్ణ ,కొండల్, ప్రసాద్, శ్రీను, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గొలుసు కట్టు మద్యం షాపులను మూసివేయాలి

నవతెలంగాణ-గుండాల

గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న గొలుసు కట్టు మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూసి వేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పెద్దపడిశాలలో గ్రామశాఖ సమావేశం మల్లెబోయిన బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసి వేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమయపాలన లేకుండా రాత్రింబవళ్ళ గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు..గుండాల మండలంలో సుమారుగా 113 బెల్ట్ షాపులు నడుస్తున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,ఎండి ఖలీల్,మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య,శాఖపురం యాకన్న తదితరులు పాల్గొన్నారు.



కార్మిక నాయకుడికి కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ శ్రీరంగాపురం సీపీఐ సీనియర్ నాయకులు ఏఐటియుసి కార్మిక వర్గ పక్షపాతి కోమూరి అప్పారావు మరణం యావత్ కార్మికుల లోకానికి తీరని లోటు అని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావులి అన్నారు. శ్రీరంగపురంలోని కార్మిక నాయకుడు కోమూరి అప్పారావు అకాల మృతి పట్ల వారికి శ్రద్ధాంజలి ఘటించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గానికి ముఖ్యంగా రైస్ మిల్ కార్మికుల కార్యదర్శిగా సుదీర్ఘకాలంగా పనిచేసేన అప్పారావు కార్మిక వర్గం న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేక కార్మిక వర్గ పోరాటాల పాల్గొని కార్మికుల యొక్క న్యాయమైన కోరికలు సాధించడంలో అప్పారావు గారి పాత్ర ఎనలేనిదని శ్రీరంగాపురం గ్రామంలో నాడు కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడంలో నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించారు ఆయన అన్నారు. ఈ సందర్భంగా అప్పారావు పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు సిపిఐ పట్టణ కార్యదర్శి షేకులతీఫ్ కాంగ్రెస్ పట్టణ నాయకులు శివయ్య సిపిఐ డివిజన్ కార్యదర్శి కె రమేష్ మోషిన్ సతీష్ జీవి రాజు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.





అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని సూర్యానాయక్‌తండాలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్‌గా ధరావత్ సైదులునాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవాలయ కమిటీ సభ్యులుగా దారావత్ జానునాయక్, ధరావత్ సంజీవ, ధరావత్ సుధాకర్ నాయక్,దారావత్ నరేష్‌నాయక్, ధరావత్ రమేష్ నాయక్, నియమితులయ్యారు. దేవాలయ కమిటీ చైర్మెన్ సైదులు నాయక్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.



కోతికి దహన సంస్కారాలు

నవతెలంగాణ-రామన్నపేట

కోతులు ఎన్ని అల్లర్లు చేసిన, దాడులు చేసి గాయపరిచిన ప్రజల్లో కోతులకున్న స్థానం పదిలంగానే ఉందనే చాటి చెప్పే సంఘటనలు ఎన్నో ఈ మానవ సమాజంలో జరుగుతున్నాయి. రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో ఆదివారం విద్యుత్ ఘాతంతో ఒక కోతి మృతి చెందగా గ్రామంలోని చెందిన యువకులు కడారి వెంకన్న, నాగటి గణేష్, కడారి నాగరాజు మృత కోతికి సమీప వ్యవసాయ క్షేత్రంలో గోతి తీసి ఖననం చేశారు.పూలు వేసి నివాళులర్పించారు. మానవత్వం చాటుకున్న ఆ యువకులను గ్రామ ప్రజలు అభినందించారు.



కండక్టర్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-శాలిగౌరారం

ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన వల్లాల గ్రామానికి చెందిన కండక్టర్ వైద్యుల ప్రకాష్ కుటుంబానికి అతని ఆర్టీసీ తోటి స్నేహితులైన ఉద్యోగులు అండంగా నిలిచారు. వల్లాలలోని ప్రకాష్ స్వగృహంలో అతని ఆర్‌టిసి స్నేహితులు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రకాష్ భార్య రేణుకకు, కుమారులకు 45 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తోటి స్నేహితులు కట్టగూరి వెంకటేశ్వర్లు, గుండ్లపెల్లి పరమేష్,రవి అందజేశారు.